స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 66 | శనివారం, 25 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 66 | SATURDAY, JULY 25, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## మకరధ్వజ్ గేట్ వద్ద విపక్ష ఎంపిల ఆందోళన

• మాధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు విపక్షాల డిమాండ్

2

## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు

• ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు • పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ • క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల మిగతా 2లో..



## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ అదేశాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన మిగతా 2లో..

## కేంద్రం దిద్దుబాటు

### ఎన్టీఏలో భారీ ప్రక్షాళన.. 47మంది ఉద్యోగులపై వేటు

• కొలువుల నుంచి శాశ్వతంగా తొలగింపు • వారిలో కొందరిపై సివిల్, క్రిమినల్ చర్యలు • ఎన్టీఏకు మంజూరైన రెగ్యులర్ పోస్టులు 39 • ప్రస్తుతం ఉన్న రెగ్యులర్ ఉద్యోగులు 24 మందే..

న్యూఢిల్లీ, జూలై 24: నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విద్యార్థులు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన తెలుపుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. నీట్, జేఈఈ సహా పలు జాతీయ స్థాయి పరీక్షలు నిర్వహించే స్వయంప్రతిపత్తి సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) 47 మంది ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. వారిలో కొందరిపై లీగల్, క్రిమినల్ చర్యలు చేపట్టనున్నట్లు ఎన్టీఏ వర్గాలు శుక్రవారం తెలిపాయి. అయితే, ఉద్యోగాల నుంచి ఎవరిని తొలగించారన్న వివరాలను బయటపెట్టలేదు. కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని పంచాయతీరాజ్ మిగతా 2లో..



## 10 ఏళ్ల జైలు.. రూ.10 కోట్ల జరిమానా!

• ప్రశ్నపత్రాల లీకేజీ దోషులపై కఠిన చర్యలు • ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో 3 నెలల్లోపు విచారణ పూర్తి చేసి, శిక్షలు విధించేలా ప్రతిపాదనలు • ప్రస్తుత చట్టంలో సవరణలకు నిర్ణయం • ముసాయిదా బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం! • రీల్స్ చేయండి.. ఇన్‌స్టాలో యాక్టివ్‌గా ఉండండి • యువతకు బాగా దగ్గరవ్వండి • కేంద్ర మంత్రులకు ప్రధాని మోదీ సూచన

2లో..



## కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్రానికి లేఖ

• జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఎన్‌డీఎస్ఏ నుంచి మార్గదర్శకాలు కోరాలి • ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకే ఫ్రీ'ఫ్లో మోడ్‌లో బ్యారేజీలు • పూర్తి సాంకేతిక నివేదికల ఆధారంగానే తుది నిర్ణయం • అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమగ్ర నివేదిక పంపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మిగతా 2లో..

## చదువే పిల్లలకు శాశ్వత ఆస్తి

• తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమన్వయంతోనే విద్యార్థుల విజయం • వచ్చే ఏడాదికి గిరిజన ప్రాంత పాఠశాలలకు సొంత భవనాలు • రంపచోడవరం మెగా పేరెంట్–టీచర్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



దేవీపట్నం/(వార్త వేదిక సూర్య):

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన మెగా పేరెంట్–టీచర్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "విద్యే పిల్లలకు తల్లిదండ్రులు అందించే గొప్ప ఆస్తి" అని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరడం దీనికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలని సూచించారు.

### గిరిజన పాఠశాలలకు కొత్త రూపం

వచ్చే ఏడాదిలోగా గిరిజన ప్రాంతాల్లో భవనాలు లేని ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేష్ మిగతా 2లో..

## విద్యార్థులను బెదిరిస్తారా?

• జేఎన్‌యూ, ఢిల్లీ వర్సిటీలపై రాహుల్ మండిపాటు • విద్యార్థులపై పెల్లెట్ గన్‌తో కాల్పులు జరిపారంటూ ఫైర్ • ఫాస్ట్‌ట్రాక్ కోర్టులుకంటితుడుపు చర్య: కాంగ్రెస్



న్యూఢిల్లీ, జూలై 24: జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన ఆందోళనలకు విద్యార్థులు, అధ్యాపకులు దూరంగా ఉండాలని, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంటూ డీయూ, జేఎన్‌యూ ప్రకటించడంపైనా కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించి, విద్యా వ్యవస్థపై అర్థవంతమైన చర్చను చేపట్టాల్సింది పోయి.. విద్యాసంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యవహరిస్తున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే విమర్శించారు. "ప్రజాస్వామ్య హక్కుల కోసం నిలబడుతున్న విద్యార్థులను బెదిరించడానికి మీకెంత ధైర్యం? భవిష్యత్తులో

## 20ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

• విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు • క్షేత్రస్థాయి పర్యటనలతో సమీక్షిస్తున్నాం • భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటీ సిఎం భట్టి

కొత్తగూడెం, (వార్త వేదిక సూర్య):

సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే తీవ్ర ప్రమాదమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్లే రెండు బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం అయ్యాయని, తమ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితిని మార్చి సింగరేణిని వేలం పాటల్లో పాల్గొనేలా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తాము అధికారంలోకి వచ్చాక సమన్వయంతో సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపకుండా, తాడిచెర్ల బ్లాక్‌ను అడ్డుపెట్టుకుని ఇప్పుడు సింగరేణిపై నకిలీ ప్రేమ ఒలకబోస్తున్నారని, ఈ విషయాన్ని కార్మికులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌కు తగ్గట్టుగా సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లే నేడు తీవ్ర బొగ్గు కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని భట్టితదితరులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. గనిలోకి స్వయంగా వెళ్లి మిగతా 2లో..





## ఢిల్లీ ఆందోళన ముసుగులో అరాచక శక్తులు

• పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు • పోలీసులు, జర్నలిస్టులపై దాడులకు తెగించారు • నిజమైన విద్యార్థుల చేతుల్లో రాళ్లు ఎక్కడినుంచి వచ్చాయి • విపక్షాలు పార్లమెంట్‌కు రాకుండా ఎగదోసే కార్యక్రమం చేశాయి • మీడియా సమావేశంలో బండి సంజయ్

2లో..

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

• కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం • ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 66
శనివారం 25 జులై, 2026

## విద్యార్థులను బెదిరిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

సమయం వచ్చినప్పుడు మీరు దీనికి జవాబుదారీగా నిలవాల్సి ఉంటుందని గుర్తు పెట్టుకోండి'' అని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ప్రశ్నపత్రాల లీకేజీలపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు కేవలం కంటితుడుపు చర్య అని, దానితో ఎలాంటి ప్రయోజనమూ ఉండ దని కాంగ్రెస్ మండిపడింది. గురువారం అర్ధ రాత్రి ప్రధాని మోదీ వీడియో విడుదల చేయ డంపైనా విమర్శలు చేసింది. ఇది ఏకపక్ష మన్‌కీబాత్ కాదని, ప్రధాని పార్లమెంటులో మాట్లాడాలని పేర్కొంది. ప్రధాని మోదీ బహి రంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిం ది. మరోవైపు, విద్యా సంస్కరణలు, జవాబు దారీతనం కోరుతున్న విద్యార్థులను మోదీ ప్ర భుత్వం దేశ శత్రువుల్లా చూస్తోందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ విమర్శించారు. దేశంలో విద్యా వ్యవస్థ నాశనం కావడంతోనే విద్యార్థులు ఉద్యమాలు చేపట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాగా, ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై భద్రతా బలగాలు పెల్లెట్ గన్స్‌తో కాల్పులు జరపడం దుర్మార్గ మని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మం డిపడ్డారు. పెల్లెట్ గన్ వాడలేదంటూ అబద్ధా లు చెబుతున్నారని.. కానీ వాడారనేదానికి సాక్ష్యమిదేనంటూ సాహిల్ అనే విద్యార్థికి తగిలిన గాయాలను చూపారు. ఇలాంటి బా ధితులు ఎంతో మంది ఉన్నారని.. ఒక్కొక్కరు గా బయటికి వస్తున్నారని పేర్కొన్నారు. మరో వైపు, పెల్లెట్ గన్స్‌ను వినియోగించడంపై ఆర్ ఏఎఫ్ శుక్రవారం అంతర్గత విచారణ చేపట్టింది.

## 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

(మొదటి పేజీ తరువాయి)

బొగ్గు నాణ్యతను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, గని పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించాను. రాష్ట్ర భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వేలం పక్రియలో చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకోవాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడం శుభపరిణామం. అలాగే భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ కూడా సింగరేణికే దక్కేలా మన ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణెళి మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భట్టి అన్నారు.

## మకరధ్వజ్ గేట్ వద్ద విపక్ష ఎంపిల ఆందోళన

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు విపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ, జులై24: నీట్ యజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. ఈ అంశంపై చర్చకు ముందుగా మంత్రి ప్రధాన్ తప్పనిస రిగా రాజీనామా చేయాల్సిందేనని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఈ మేరకు శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలోని మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. 'ప్రధా న్ను తొలగించాలి' అనే బ్యానర్లతో నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి న నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. వరుసగా ఐదో రోజు శుక్రవారం పార్లమెంట్‌లోని 'మకర్ ద్వార' వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసన ప్రదర్శన కొనసాగించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, లేదా ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని విపక్ష ఎంపీలు ప్లకార్డులు చేతబూని నినాదాలతో హోరెత్తించారు. గురువారం మకర్ ద్వార్ వద్ద అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు పరస్పర నిరసనలతో ఎదురెదురుగా నిలబడి ఆందోళన చేపట్టడం ఉద్రిక్తతకు దారితీసింది.

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించ నుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి విని యోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔట ర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూముల పై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు పక్రియను వేగవం తం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్ప నపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాం పల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్ పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లా పూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం..

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజ మాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టి విటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికా రులను ఆదేశించారు. Tద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యా సంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆ ర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీక రించి పట్టుబడితే డీ'అడిక్షన్ సెంటర్‌కు తరలించాల న్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు.

# కేంద్రం దిద్దుబాటు..

(మొదటి పేజీ తరువాయి)

శాఖకు బదిలీ చేసిన మరుసటి రోజే ఎన్టీఏలో భారీ ప్రక్షాళన మొదలు కావటం విశేషం. ఎన్టీఏను కేంద్ర ప్రభుత్వం 2017లో ఏర్పాటు చేసింది. నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణ కోసం స్వయంప్రతిపత్తి సంస్థగా దీనిని ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ప్రస్తుత పరిస్థితిపై కేంద్ర విద్యాశాఖ ఈ నెల 22న రాజ్యసభకు వివరణ ఇచ్చింది. సంస్థలో మంజూరైన శాశ్వత పోస్టులు 39 కాగా, ప్రస్తుతం 24 మంది రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే ఉన్నట్లు తెలిపింది. 74 మంది కాంట్రాక్టు, 124 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నట్లు వివరించింది. వీరిలో ఎవరిని ఉద్యోగాల నుంచి తొలగించిందో మాత్రం శుక్రవారం వెల్లడించలేదు. కాగా, కొన్ని జనరల్ మేనేజర్ స్థాయి ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి ఎన్టీఏ తాజాగా నోటిఫికేషన్ జారీచేసింది. యూపీఎస్సీకి చెందిన ప్రతిభా సేతు పోర్టల్ ద్వారా 16మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. జాతీయ స్థాయి పోటీ పరీక్షల నిర్వహణలో ఎన్టీఏ ఎక్కువగా అవుట్‌సోర్సింగ్ విధానాన్ని అనుసరిస్తుంది. పరీక్ష పేపర్ తయారీ మాత్రమే ఎన్టీఏ చూసుకుంటుంది. పేపర్ ముద్రణ, పరీక్ష కేంద్రాలకు తరలింపు, స్ట్రాంగ్ రూముల్లో భద్రపర్చటం, పరీక్షల నిర్వహణ, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల బయోమెట్రిక్ వివరాల సేకరణ, విద్యార్థులను భౌతికంగా చెక్‌చేయటం, సీసీటీవీ కెమెరాల నిర్వహణ వంటి పనులన్నీ వివిధ సంస్థలకు అప్ప గిస్తుంది. ఎంపిక చేసిన సబ్జెక్టు నిపుణుల నుంచి ప్రశ్నలు సేకరించి, అన్నీ కలిపి తుది పరీక్ష పేపర్‌ను తయారు చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతారు. పరీక్ష పేపర్‌ను ఎక్కడ ముద్రిస్తున్నారన్న విషయం సంస్థలోని ఉన్నత స్థాయి అధికారులు ఒకరిద్దరికి మాత్రమే తె లుస్తుంది. అయితే, పరీక్ష పేపర్ ముద్రణ నుంచి పరీక్ష నిర్వహణ వరకు ఉండే వివిధ దశల్లో అవుట్‌సోర్సింగ్ సంస్థల మధ్య ఏమాత్రం సమన్వయం లోపించినా తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్టీఏలో ఉద్యోగులు చాలా తక్కువ మంది ఉన్నందున అవుట్‌సోర్సింగ్ విధానం తప్పనిసరి అయ్యిందని ఆ సంస్థ వర్గాలు తెలిపాయి. తాజాగా నీట్ పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో ఈ విధానంలో సమూల మార్పులు తీసుకురానున్నట్లు వెల్లడించాయి.

## 10 ఏళ్ల జైలు.. రూ.10 కోట్ల జరిమానా!

న్యూఢిల్లీ, జూలై 24: పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇందుకు సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న 'పబ్లిక్ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టం–2024'ను సవరించాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత చట్టం ప్రకారం.. ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వ్యక్తిగత కేసుల్లో దోషులకు 3 నుంచి 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానాను విధిస్తున్నారు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5–10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. ఈ శిక్షలు, జరిమానాలను భారీగా పెంచుతూ చట్టాన్ని సవరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై క్యాబినెట్ భేటీలో చర్చించారు. అనంతరం ఈ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఇక, పేపర్ లీకులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఢిల్లీ హైకోర్టులో తొలి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటవగా.. మరో నాలుగింటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ న్యాయస్థానాల పరిధిలో లీకులకు సంబంధించిన కేసుల విచారణను మూడు నెలల్లో పూర్తిచేసి దోషులకు శిక్ష విధించేలా బిల్లులో ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. సోమవారమే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో మరింత సమర్థంగా కొనసాగాలని ప్రధాని మోదీ కేంద్ర మంత్రులకు సూచించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో క్రియాశీలంగా ఉండాలన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌ను ఎంత మంది యాక్టివ్‌గా వినియోగిస్తున్నారంటూ క్యాబినెట్ భేటీలో మోదీ మంత్రులను ప్రశ్నించినట్లు తెలిసింది. ప్రతి మంత్రీ ఇన్‌స్టాలో యాక్టివ్‌గా ఉండాలని, ప్రభుత్వ కార్యక్రమాలను పోస్ట్ చేయడమేగాక.. యువతతో మమేకం అయ్యే సమాచారాన్ని కూడా పోస్ట్ చేయాలని సూచించినట్లు సమాచారం. అలాగే రీల్స్ చేయడంతో పాటు ఇతర వీడియోలు కూడా పోస్ట్ చేసి యువతకు మరింత చేరువ కావాలని మంత్రులకు స్పష్టం చేసినట్లు తెలిసింది. యువత ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్కువగా ఉంటోందని మోదీ సూచించారు.

# చదువే పిల్లలకు శాశ్వత ఆస్తి



(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శిథిలమైన పాఠశాల భవనాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగా ప్రైవేట్ పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలిపారు. ప్రభుత్వ బడుల ముందు 'నో అడ్మిషన్' బోర్డులు కనిపించడం విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుకు నిదర్శనమన్నారు.

### ర్యాంకర్లతో తొలిసారి ప్రభుత్వ పాఠశాలల ప్రచారం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలకు గుర్తింపుగా తొలిసారిగా టెన్త్, ఇంటర్ ర్యాంకర్ల ఫొటోలతో ప్రకటనలు ఇచ్చామని మంత్రి లోకేష్ తెలిపారు. ఇది ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమష్టి విజయమన్నారు.

### విద్యతో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం

తల్లికి వందనం, విద్యార్థి కిట్లు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్యా విధానాలు, లీప్ కార్యక్రమాల ద్వారా విద్యా ప్రమాణాలను పెంచుతున్నామని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### విద్యార్థులతో సీఎం ఆత్మీయత

మెగా పీటీఎంలో భాగంగా విద్యార్థుల ప్రగతి నివేదికలను సీఎం చంద్రబాబు పరిశీలించారు.



స్మార్ట్ బోర్డు బోధన, పాఠశాల ఆవరణలో మొక్కల సంరక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. "కలలు కనండి.. వాటిని సాధించేందుకు కష్టపడండి" అంటూ విద్యార్థులకు సీఎం చంద్రబాబు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్రానికి లేఖ

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సవిక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ సూచించిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మడు బ్యారేజీలను నీటి నిల్వ లేకుండా విధానంలో నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ పాటు పలువురు సీనియర్ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. భవిష్యత్తులో నీటి నిల్వ, పంపింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలా వద్దా అన్న అంశంపై కేవలం రాజకీయ ఒత్తిళ్లు లేదా పైకి కనిపించే పరిస్థితుల ఆధారంగా కాకుండా, అర్హత కలిగిన సాంకేతిక సంస్థల లిఖితపూర్వక సిఫారసుల ఆధారంగానే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తేల్చిచెప్పారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు పంపే లేఖలో ఎన్‌డీఎసఏ నివేదికలోని కీలక సిఫారసులు, గత సాంకేతిక పరిశీలనల వివరాలు, కేంద్ర జల సంఘం నివేదికలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ పరీక్షల ఫలితాలు, రాఫ్ట్ ఫౌండేషన్ కింద గుర్తించిన ఖాళీల వివరాలు, ఫోటోలు, ఇతర ఇంజినీరింగ్ ఆధారాలు అన్నింటినీ జతచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్యారేజీలను ఎందుకు నీటి నిల్వకు, పంపింగ్‌కు వినియోగించడం లేదన్న విషయాన్ని పూర్తి సాంకేతిక ఆధారాలతో కేంద్రానికి వివరించి, సమర్థ సాంకేతిక సంస్థల నుంచి అధికారిక అభిప్రాయం కోరాలి. ప్రభుత్వ నిర్ణయం మొత్తం అధికారిక రికార్డులో ఉండాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులకు వెంటనే అందేలా రాష్ట్ర ప్రభుత్వ రెసిడెంట్ కమిషనర్ ద్వారా లేఖను స్వయంగా అందజేయాలని కూడా మంత్రి ఆదేశించారు. సవిక్ష సందర్భంగా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఇటీవల కేంద్ర జల్ శక్తి మంత్రి చేసిన ప్రకటనలు, మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన లేఖలు సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలే బ్యారేజీల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నప్పటికీ, ఎన్‌డీఎసఏ నివేదికలో స్పష్టంగా సూచించిన 'ఫ్రీ'ఫ్లో విధానంలో కొనసాగించాలి' అనే అంశంపై ప్రత్యేకంగా ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని వివరించారు. మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం బ్యారేజీలపై జరుగుతున్న ప్రతి శాస్త్రీయ పరిశీలన, ప్రతి సాంకేతిక పరీక్ష కేంద్ర ప్రభుత్వం, ఎన్‌డీఎసఏ సూచనల ప్రకారమే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల భద్రత, నిర్మాణాల స్థిరత్వం, శాస్త్రీయ ప్రమాణాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. బ్యారేజీల పునరుద్ధరణ పనులపై జరిగిన సవిక్షలో అధికారులు మంత్రి దృష్టికి కీలక అంశాలను తీసుకువచ్చారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ తాజా జీపీఆర్ పరీక్షలు, ఇతర సాంకేతిక సమాచారం విశ్లేషణను తుది దశకు తీసుకెళ్లిందని తెలిపారు. అలాగే అన్నారం బ్యారేజీ రాఫ్ట్ ఫౌండేషన్ కింద కూడా ఖాళీలు ఉన్నట్లు సూచించే సాంకేతిక ఆధారాలు లభించాయని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ కూడా నీటిని నిల్వ చేయడం సురక్షితం కాదని అధికారులు వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధ్యయనాల ఆధారంగా మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ కాన్సెప్ట్ డిజైన్ ఈ ఆగస్టు నెలాఖరులోగా సిద్ధమవుతుందని, మధ్య సెప్టెంబర్ నాటికి ప్రాథమిక వ్యయ అంచనాలు కూడా సిద్ధం కానున్నాయని అధికారులు తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అదనపు సాంకేతిక విశ్లేషణలు మరో రెండు వారాల్లో పూర్తవుతాయని వెల్లడించారు. అనంతరం వాటిని టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ ముందు ఉంచాలని మంత్రి ఆదేశించారు. పంపింగ్‌కు అవసరమైన అప్‌స్ట్రీమ్ నీటి మట్టం ప్రస్తుతం కొనసాగించే పరిస్థితి లేదని, తాత్కాలిక ఏర్పాట్లతో పంపింగ్‌కు ప్రయత్నించడం వల్ల ఫలితం లేకపోవడమే కాకుండా బ్యారేజీల కింద ఉన్న నిర్మాణ సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, 'కాళేశ్వరం బ్యారేజీల విషయంలో ఒక్క అడుగు కూడా రాజకీయ ఒత్తిళ్లతో వేయం. ప్రతి నిర్ణయం శాస్త్రీయ ఆధారాలు, ఇంజినీరింగ్ ప్రమాణాలు, నిపుణుల సిఫారసుల విదే ఆధారపడి ఉంటుంది. ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం' అని స్పష్టం చేశారు. పాలమురు'రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పురోగతిపైనా మంత్రి సమీక్ష నిర్వహించారు.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు.

# ఢిల్లీ ఆందోళన ముసుగులో అరాచక శక్తులు

హైదరాబాద్, జులై24 (వార్త వేదిక సూర్య): ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ విడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు. కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం... ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా ? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. కేరళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగితే పినరయి విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వం అంటేనే పేపర్ లీక్ ప్రభుత్వంగా మారిందని.. ఇది నిజం కాదా? అని ప్రశ్నించారు. నాడు ఎంసెట్ పేపర్, టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పేపర్, ఎసఎస్‌సీ తెలుగు, హిందీ పేపర్లు లీకయ్యాయన్నారు. పరీక్షలంటే పేపర్లు అమ్ముకుని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారంటూ బీఆరఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. మరి ఆనాడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా? అని నిలదీశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## ఆషాఢ మాసంలో భక్తి శోభ

**- కాటేదాన్‌లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గోరింటాకు వేడుకలు**

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :

ఆషాఢ మాసం సందర్భంగా కాటేదాన్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి గోరింటాకు (మెహిందీ) కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు లేత ఆకుపచ్చ చీరలు ధరించి, చేతులకు గోరింటాకు అలంకరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మహిళలు భక్తి పారవశ్యంతో పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. సంప్రదాయాన్ని, సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుక భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తితో నిర్వహించే ప్రతి కార్యక్రమం సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా, చైర్మన్ అర్థం లక్ష్మయ్య గుప్తా, ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ సురేష్ గుప్తా, కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా, అదనపు కార్యదర్శి గుడిపల్లి శేఖర్ గుప్తా , అలాగే బొగ్గారపు భారతమ్మ, సోమ నీరజ, అర్థం సంధ్యారాణి, బలుసా మౌనిక రాణి , మహిళలు పాల్గొన్నారు.

## 100 శాతం ఫలితాలే లక్ష్యం..

**నాణ్యమైన విద్యపై విద్యా సంచాలకుల దిశానిర్దేశం : విద్యా సంచాలకులు సోమిరెడ్డి**

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :



బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో నిర్వహించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల వృత్త్యంతర శిక్షణ కార్యక్రమంలో విద్యా సంచాలకులు సోమిరెడ్డి పాల్గొని 14 మండలాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి నెల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రగతిని తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ, రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేసి రోజువారీ వార్తలు, సమకాలీన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులలో కొత్త విషయాలపై ఆసక్తి పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని, ఎన్రోల్మెంట్ పెంపు కోసం సమిష్టిగా పనిచేస్తేనే 100 శాతం ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. 600 మార్కులకు 600 మార్కులు సాధించే విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కే వెంకటేశం, సునీల్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు భీమ్లా నాయక్, రవీందర్, గోవర్ధన్, లక్ష్మణమూర్తి, నరసింహులు, వివిధ మండలాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్‌వోలు, ఎంఐఎస్ రాఘవేందర్, సీఆర్పీ సుదర్శన్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

కూకట్ పల్లి, జూలై 24 ( వార్త వేదిక సూర్య) :



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. కూకట్ పల్లిలోని ఏ ఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ నిర్వహించారు. ఆ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా జర్నలిస్టులను మోసం చేసింది అన్నారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేని అసమర్ధ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యమత్యం తోనే అన్ని సాధ్యమవుతాయన్నారు. జర్నలిస్టులను విడదీయడం వల్ల వారి సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగే విధంగా ఇతర సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వంతోపాటు వారితో కుమ్మక్కైన జర్నలిస్టు సంఘాల ఎత్తులను చిత్తు చేసే విధంగా భవిష్యత్తులో వ్యూహాత్మక పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యత లోపించడం వల్ల కూకట్ పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఇప్పటికే చాలా వరకు నష్టపోయారని గుర్తు చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం కూకట్ పల్లి నియోజకవర్గ కమిటీని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య :

అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులుగా బొమ్మ గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్, సైదులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ రవికుమార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దమీది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అవినీతిపై ఆరంఘర్ చౌరస్తాలో కాంగ్రెస్ నిరసన



**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి**

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :

నీట్ ప్రశ్నాపత్రాల అవినీతి వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అరంఘార్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మంగళవారం భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పత్రాల లీకేజీ అవినీతికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్‌ను నాయకులు తీవ్రంగా ఖండించారు. తక్షణమే బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో నీట్ పరీక్షల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకతను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్ల వెంకటేశ్వర్లు, కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ్, మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్, రాజేంద్రనగర్ ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు మహేష్ గౌడ్ , శ్రీధర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హామీలపై బీజేపీ ఘాటు విమర్శలు

**రైతుల భూములపై కన్నేస్తే సహించం..**

**బహదూర్‌గూడ భూసేకరణపై ఆగ్రహం**

**షాద్‌నగర్ బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో తోకల శ్రీనివాస్ రెడ్డి ఫైర్**



రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం శుక్రవారం షాద్‌నగర్‌లో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. రైతులు, మహిళలు ఆశించిన మేరకు లబ్ధి పొందలేదని ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. బహదూర్ గూడలో 650 ఎకరాల భూసేకరణ, 350 ఎకరాల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ఆరోపించారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మహిళలకు ప్రకటించిన మహాలక్ష్మి పథకం సహా ఆర్థిక హామీల అమలులో లోపాలు ఉన్నాయని, అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళల ఉపాధి, స్వయం ఉపాధి, భద్రత అంశాల్లో ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో దేశం అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు, విదేశాంగం, జాతీయ భద్రత రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ దాడులపై బీఆర్ఎస్వీ గర్జన..

**కేంద్రంపై కేటీఆర్ ఫైర్ -- విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలంటూ భారీ ధర్నా**



రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :

ఢిల్లీలో సీజేపీ నిరసన కార్యక్రమంలో గాయపడిన విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలను తీవ్రంగా నిరసిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ధర్నాలో విద్యార్థులు, యువత, పార్టీ శ్రేణులు పాల్గొన్ని నిరసన తెలిపారు. కార్యక్రమంలో కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని మండిపడ్డారు. దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నాలను దేశ ప్రజలు సహించరని, విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు తిప్పికొట్టే సమయం వచ్చిందని హెచ్చరించారు. ఢిల్లీలో గాయపడిన విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్వీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

నిరసనలో విద్యార్థులు, నిరుద్యోగులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ధర్నా చౌక్‌ను హోరెత్తించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను వెంటనే విరమించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు చారి రాముయాదవ్, కొంపల్లి జగదీష్, ఉప్పల్ శ్రీను, రాఘవేందర్ యాదవ్, మైసీ రెడ్డి, భాస్కర్, ప్రదీప్ చిన్న, వెంకటరమణ, అనిల్, రిషి నాని తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉండాలి

**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలి**

**శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్**



కూకట్ పల్లి, జూలై 24 (వార్త వేదిక సూర్య) :

ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ ముందుండాలని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరికీ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలో గల వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ, పాపి రెడ్డి నగర్, పాపారాయుడు నగర్, దీనబంధు కాలనీ, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, ఆర్పి కాలనీ, వెంకటేశ్వర నగర్, రామకృష్ణ నగర్ కాలనీలోని బిఎల్ఓ/బిఎల్ఏలు, వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో పార్టీ బీఎల్ఏలు అందరూ ముందుండాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా నాయకులు ఏకాంత్ కల్పన గౌడ్, భాష్పక యాదగిరి, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, పట్వారీ శశిధర్, కావూరి ప్రసాద్, పరశురాం, కృష్ణ, మన్నేపల్లి సాంబశివ రావు, ముత్తయ్య, ఆంజనేయులు, పోసాల రాజు, వెంకటేష్, మెహమూద్, ఏకనాథ్, మిరాజ్, నాగేందర్, ఉదయ్, రాంచందర్ గౌడ్, రవి కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు వసీం, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు సామ్సన్, మహిళలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్

**మూసాపేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**

**విద్యే గొప్ప బహుమతిగా.. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం**

**మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**



కూకట్ పల్లి, జూలై 24 (వార్త వేదిక సూర్య) :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "గిఫ్ట్ ఏ స్మైల్" సేవా కార్యక్రమాలు కూకట్ పల్లి నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తూ, విద్యే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ చేపట్టిన "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉపయోగపడే విద్యా సామగ్రిని అందించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పుస్తకాలను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు తమలో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందిస్తాయని, అవసరమైన సమయంలో అందించిన సహాయానికి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము నిఖిల్ కుమార్, అరుణ్, కృష్ణ, అర్జున్, కర్క నిఖిల్, దేవేందర్, క్రాంతి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

"గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా కేటీఆర్ జన్మదినాన్ని వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడే ప్రయత్నం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ మణికొండ, నెక్నంపూర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండ పైప్‌లైన్ రోడ్డులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కేటీఆర్ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం సమీపంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## షాపూర్ సీఐ నరేందర్ రెడ్డికి ఆత్మీయ వీడ్కోలు!

**-పూలవర్షం మధ్య షాపూర్ సీఐ నరేందర్ రెడ్డికి ఘన సన్మానం -- చేవెళ్లకు బదిలీ**

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :



షాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ నరేందర్ రెడ్డి చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో షాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు పలువురు సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. సీఐ నరేందర్ రెడ్డిని పూలమాలలు, గులాబీ పూలతో ఘనంగా సన్మానించి, షాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆయన అందించిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా ఆయన గుర్తింపు పొందారని సహచర అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, షాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే అవకాశం లభించడం తనకు సంతోషంగా ఉందని, సహచర అధికారులు, సిబ్బంది అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని తెలిపారు. అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కూడా అదే నిబద్ధతతో ప్రజాసేవ కొనసాగిస్తానని అన్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షల మధ్య సీఐ నరేందర్ రెడ్డి చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో విధులు స్వీకరించేందుకు బయలుదేరారు.

## 100కు పైగా ప్రముఖ సంస్థలతో పెన్ మెగా ఉద్యోగ మేళా

సికింద్రాబాద్, జూలై 24(వార్త వేదిక సూర్య)



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెన్ కమ్యూనిటీ, 3జీహెచ్ఆర్ సర్వీసెస్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మరియు తెలంగాణ డిజిటల్ ఉపాధి మార్పిడి కేంద్రం (డీఈఈటీ) సంయుక్త ఆధ్వర్యంలో పెన్ మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉద్యోగ మేళా జూలై 25, శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు హైదరాబాద్‌లోని సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయం, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, నాంపల్లిలో జరగనుంది. ఈ సందర్భంగా 100కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొని 5 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా ఈ ఉద్యోగ మేళాలో పాల్గొని తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగ మేళాలో పాల్గొనడానికి ఎలాంటి రుసుము లేదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యం

**బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్**

సికింద్రాబాద్, జూలై 24(వార్త వేదిక సూర్య)

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం తార్నాక డివిజన్ పరిధిలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేయించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనది పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని అధికారులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అఖిల పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 66
శనివారం
25, జులై 2026

# నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం




**విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలి**

**ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

కూకట్ పల్లి, జూలై 24 (వార్త వేదిక సూర్య) :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరసనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ర్యాలీలలో శుక్రవారం ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా జరిగింది. శంషిగూడా చౌరస్తా నుంచి గుడ్ విల్ హోటల్ చౌరస్తా" వరకు డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ కి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులపై దాడులు, అరెస్టులకు వ్యతిరేకంగా నిరసనలు, ప్రజల నుండి లభిస్తున్న మద్దతును చూస్తుంటే, ప్రతిపక్ష నాయకులపై జరిగిన అక్రమ అరెస్టులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకుల అరెస్టు ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధమని, నీట్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అణిచివేతకు పాల్పడుతుందని, నీట్ అక్రమాలకు బాధ్యత వహిస్తూ,(విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్) కారణమని, కావున వారు వెంటనే తమ పదవిని రాజీనామా చేయాలనీ "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ డిమాండ్ చేశారు. ర్యాలీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఈ నిరసన కార్యక్రమంలో తమ మద్దతు తెలియజేశారు. అగ్రనేతల అక్రమ అరెస్టులకు నిరసనగా, కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ఖండిస్తూ, ఆల్విన్ కాలనీ డివిజన్ లో 'ధర్నా' ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు భారీ ఎత్తున పాల్గొని శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, యువకులు, టీం పట్వారీ తదితరులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పూరి జగన్నాథ్ రథయాత్రలో అన్నదాన కార్యక్రమం.. పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

రాజేంద్రనగర్, జులై 24 (వార్త వేదిక సూర్య) :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పూరి జగన్నాథ్ రథయాత్ర సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టీ. ప్రేమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, సన్నావుల రఘు శేఖర్, జగదీష్, అనిల్, శివ, మధుకర్, ఆంజనేయులు, రాజు తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తున్న డా. బొల్లినేని భాస్కర్ రావుకు ఘన సత్కారం

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :



కిమ్స్ హాస్పిటల్స్ అధినేత డా. బొల్లినేని భాస్కర్ రావును నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీశ్రీతో పాటు ఏఏటీటీ ( ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్) ఈసీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత 21 సంవత్సరాలుగా కళాకారులకు ఆరోగ్య బీమా అందిస్తూ వారి సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్న డా. బొల్లినేని భాస్కర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఏటీటీ తరఫున శాలువాతో ఘనంగా సత్కరించారు. కళాకారుల పట్ల ఆయన చూపుతున్న సేవాభావాన్ని కొనియాడారు.

## జూలై 28న ఐవిఎఫ్ సేవల పై అవగాహన సదస్సు

మహేశ్వరం జూలై 24 వార్త వేదిక సూర్య



గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సంతానోత్పత్తి (ఫెర్టిలిటీ) వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఆర్ఎక్స్ పి ఈ ఆర్ట్ డిజిటల్ క్లినిక్స్, మామ్ ఐ వి ఎఫ్ సెంటర్ , హైదరాబాద్ సంయుక్తంగా జూలై 28, 2026న ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. మహేశ్వరం గ్రామం అమీర్‌పేట్ గ్రామం,లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, నిపుణుల వైద్యుల సలహాలు, ప్రాథమిక పరీక్షలు, ఫెర్టిలిటీ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన దంపతులకు ఆధునిక ఐవిఎఫ్ చికిత్సలపై పూర్తి వివరాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు హైదరాబాద్‌కు పలుమార్లు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఆర్ఎక్స్పిఈఆర్ డిజిటల్ క్లినిక్స్ ద్వారా ప్రారంభ పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, చికిత్సల సమన్వయం ఒకే వేదికపై అందించనున్నట్లు తెలిపారు. చికిత్సపై ఉన్న అపోహలను తొలగిస్తూ, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటు ధరల్లో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమం 026 జూలై 28న నిర్వహించబడుతుందని, మహేశ్వరం, అమీర్‌పేట్ తో పాటు పరిసర గ్రామాల సంతానలేమితో బాధపడుతున్న దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు

**- ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే అందించండి..**

**ఆలస్యం చేస్తే ఇబ్బందులు తప్పవు**

**- రాజేంద్రనగర్ ఈఆర్ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మొత్తం 6,35,283 మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటివరకు 3,26,785 మంది ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరించి డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించారు. దీంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో 51.44 శాతం పురోగతి సాధించినట్లు తెలిపారు. ఇంకా 2,78,670 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలు అందాల్సి ఉందని, అలాగే 29,828 మంది ఓటర్ల చిరునామాలు గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా స్పందించి తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి అందించాలని కోరారు. ఓటర్ల సౌకర్యం కోసం శని, ఆదివారాల్లో నియోజకవర్గంలోని అన్ని బస్తీలు, కాలనీలు, పోలింగ్ బూత్‌లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో బీఎల్ఓలు, సంబంధిత విభాగాల సిబ్బంది అందుబాటులో ఉండి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని చెప్పారు.

ఈ రెండు రోజులను ఓటర్లు సద్వినియోగం చేసుకుని తమ ఫారాలను పూర్తి చేసి అందించాలని సూచించారు. ఆలస్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు నమోదు విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆగస్టు 3వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాలను అందించి నట్లయితే ఓటరు జాబితాలో పేరు నమోదు ప్రక్రియ సులభంగా జరుగుతుందని సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గడువు తర్వాత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలంటే చిరునామా ధృవీకరణ పత్రం, వయస్సు ధృవీకరణ పత్రాలు వంటి ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటు హక్కును కాపాడుకునేందుకు వెంటనే ఎన్యూమరేషన్ ఫారం తీసుకుని పూర్తి చేసి అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మహేశ్వరంలోని కొనసాగించాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన మండల నాయకులు**



మహేశ్వరం జులై 24 వార్త వేదిక సూర్య

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామ పరిధిలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇతర ప్రాంతాలకు తరలించాలనే ఊహాగానాలపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మహేశ్వరం, శంషాబాద్, ఇబ్రాహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కలిపి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంగా ఏర్పాటు చేసి, జిహెచ్ఎంసి పరిధిలోని మంఖాల్ రెవెన్యూ ప్రాంతంలో నిర్మించనున్నట్లు పత్రికలలో వార్తలు వస్తుండటంతో మహేశ్వరం మండల ప్రజలు దీనికి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్వరం గ్రామం 1995 సంవత్సరంనుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కేంద్రంగా కొనసాగుతూ, నియోజకవర్గ ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను సులభతరం చేస్తోంది. ఈ కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి కూడా అధిక మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. ఇటీవల మహేశ్వరం ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతూ ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగి, రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అదేవిధంగా మహేశ్వరం ప్రాంతం కందుకూరు, కడ్తాల్, ఆమంగల్ ప్రాంతాలకు మధ్యస్థంగా ఉండటంతో ఆ ప్రాంతాల ప్రజలు కూడా ఇక్కడే సులభంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించుకుంటున్నారు. ఈ కార్యాలయాన్ని జిహెచ్ఎంసి పరిధిలోకి తరలిస్తే ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు, సమయం ఇతర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో మహేశ్వరం మండల ప్రజలు తమ వినతిని రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ అధికారులకు తెలియజేశారు. అనంతరం అధికారులు మహేశ్వరం మండల పరిధిలోని సిరిగిరిపురం గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 71లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఆర్డిఓ, ఆ ప్రదేశాన్ని సందర్శించి సర్వే నిర్వహించరు,.

కాబట్టి మహేశ్వరం మండల కేంద్రంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కొనసాగించాలని మహేశ్వరం మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండల సర్పంచులంతా కలిసి కలెక్టర్ కి వినతి పత్రం ఇయ్యడం జరిగింది . ఈ కార్యక్రమంలో దేవుళ్ళ నాయక్, పద్మ కృష్ణ , జగదీష్, శంకరయ్య, జ్యోతి కుమార్ నాయక్, జయమ్మ కృష్ణ , పోతుళ్ళ మల్లమ్మ , క్రిష్ణవేణి శ్రీనివాస్, మొతిలాల్ జ్యోతి ,సిల్వారెడ్డి, లక్ష్మమ్మ,చంద్రయ్య, అంబయ్య, పాండు యదవ్, వెంకటవీర్ రెడ్డి, చంద్రశంకర్ రెడ్డి జోమల రమేష్, హనుమంతు, రాజు నాయక్ , రవి,దుడ్డి కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు...

# ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ తొలగించండి

**డంపింగ్ యార్డ్ కారణంగా దోమలు ఈగలతో పెను ప్రమాదంగా మారిన వైనం**

**అటు శివాలయం ఇటు ప్రజల నివాసాలు మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తారా**

**తక్షణమే మహేశ్వరం గ్రామపంచాయతీ పాలకవర్గం జోక్యం చేసుకొని డబ్బింగ్ తొలగించాలి**

**డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజలు అనారోగ్యాల పలువుతారు**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్**

మహేశ్వరం, జులై 24 వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండల కేంద్రం ఒకటో వార్డులో శివాలయం ప్రజల నివాసాలు మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం పట్ల మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దగూటి మహేందర్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారే డంపింగ్ చెత్త వేయడం వల్ల కరెంటు పోయినప్పుడు బయటకు వెళ్తే దోమలు ఈగలు భరించలేని దుర్వాసన ఎప్పుడు ఎలాంటి రోగాలు వస్తాయో అని కాలనీ ప్రజలు భయపడుతున్నారని శివగంగ ఆలయానికి భక్తులకు వెళ్తుంటే భరించలేని దుర్వాసన వస్తుందని భక్తులు కూడా ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటు ఆలయం అటు కాలనీ ప్రజలు ఉన్నప్పుడు ప్రజల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఎవరైనా చేస్తారని ఇలాంటి ఆలోచన ఎందుకు వచ్చిందో వారికే తెలియాలి అన్నారు. డంపింగ్ కారణంగా దోమలు పెరిగి భరించలేని పరిస్థితి వస్తుందని ఇంత జరుగుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం శోచనీయంగా ఉందన్నారు. ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ తరలించకపోవడం పట్ల మహేందర్ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ఇక్కడి నుంచి తొలగించాలని ఇక్కడ చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా చేయాలని ఆయన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరారు. ఇది వర్షాకాలం వర్షాలు పడి దుర్వాసన మరింతగా పెరుగుతుందని తక్షణమే గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ఇలాగే ఉంటే కాలనీ ప్రజలకు రోగాలు వచ్చి ప్రమాదాలు జరుగుతాయని ఏం జరిగినా మాకు సంబంధం లేనట్టు గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోరా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల రోగాల పాల ఏమైనా జరుగుతే బాధ్యులు ఎవరవుతారని ఆయన ప్రశ్నించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం బాధ్యత తీసుకుంటుందా అని ప్రశ్నించారు.

డంపింగ్ యార్డ్ చెత్తాచెదారం ఇక్కడ నుండి తీసి పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. తొలగించాల్సిన గ్రామపంచాయతీ సిబ్బంది ఇక్కడ చెత్త వేస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలకేం సందేశమిస్తున్నారని ఆయన అన్నారు.

# విద్యుత్ నిర్వహణ పనులతో నేడు పలు ప్రాంతాల్లో పవర్ షట్‌డౌన్

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :

కిస్మత్‌పూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శనివారం (జూలై 25) పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఏఈ/ఓపీ కిస్మత్‌పూర్ ఏ. మల్లేష్ రాజ్ తెలిపారు. 11కేవీ ధాత్రి ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. ప్రభావిత ప్రాంతాలు: శ్రీనివాసం ఎన్‌క్లేవ్, ఓం నగర్, ధాత్రి ఎన్‌క్లేవ్, ఆనంద్ నగర్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాస్ తదితర ప్రాంతాలు. అలాగే 11కేవీ దుర్గాదేవి ఫీడర్ పరిధిలో ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నారు. ప్రభావిత ప్రాంతాలు: డీడీ కాలనీ, మిడ్‌సిటీ కాలనీ, ఆదర్శ నగర్ రోడ్లు నెం.9, 10, అభ్యుదయ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ 60 స్క్వేర్, మంచన్‌పల్లి ఎన్‌క్లేవ్, వీరబ్రహ్మేంద్ర కాలనీ, సత్య ఎన్‌క్లేవ్, ఝాన్సీ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాలు. నిర్వహణ పనులకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.






## కిసాన్ ఫ్యాషన్ మాల్ ప్రారంభించిన ప్రియాంక మోహన్

హైదరాబాద్ : (వార్త వేదిక సూర్య)

హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ ఎక్స్ రోడ్‌లో కిసాన్ ఫ్యాషన్ మాల్ ప్రారంభోత్సవానికి హీరోయిన్ ప్రియాంక మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతీ ప్రజ్వలన చేశారు. ఆమెతో పాటు సంస్థ యాజమాన్యం, పలువురు ప్రముఖులు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీలు, పెద్ద సంఖ్యలో ఫ్యాషన్ అభిమానులు వినియోగదారులు కూడా హాజరయ్యారు. 1959లో స్థాపించబడిన కిసాన్ ఫ్యాషన్ మాల్, ఆరు దశాబ్దాలకు పైగా నాణ్యత, విశ్వసనీయత, అందుబాటు ధరలకు ప్రతీకగా నిలుస్తూ ఫ్యామిలీ ఫ్యాషన్ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. చిన్న వస్త్ర వ్యాపారంగా ప్రారంభమైన ఈ సంస్థ నేడు తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ప్రముఖ రెడీమేడ్ వస్త్రాల రిటైల్ చైన్‌గా అభివృద్ధి చెందింది. నిజామాబాద్, మెదక్, నిర్మల్, లాతూర్, పర్భనీ, సుచిత్ర సెంటర్, బీరంగూడతో పాటు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విజయవంతంగా శాఖలను నిర్వహిస్తోంది.

"ఏక్‌దమ్ ఫ్యాషన్" అనే సంస్థ నినాదానికి అనుగుణంగా ఆధునిక ఫ్యాషన్, నాణ్యత, అందుబాటు ధరలను ఒకే వేదికపై అందిస్తూ కుటుంబాల కోసం సంపూర్ణ షాపింగ్ గమ్యస్థానంగా ఈ నూతన బ్రాంచ్ నిలవనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## కేంద్రంపై నిరసనగా విద్య సంస్థలు బంద్ విజయవంతం

మహేశ్వరం జులై 24 వార్త వేదిక సూర్య

దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన నిర్వహించే నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ కావడం తో కొంతమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. నీట్ పేపర్ లీక్ కావడం పూర్తిగా కేంద్రప్రభుత్వం వైఫల్యమే కాబట్టి గత నెల రోజుల నుంచి జంతర్ మంతర్ లో ప్రముఖ ఉద్యమకారుడు సైంటిస్ట్ అయినటువంటి వాంగ్ చుక్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చెయ్యాలని కోరుతూ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చెయ్యడం జరిగింది ఆయన దీక్షని మధ్యలోనే కేంద్రప్రభుత్వం పోలీసు బలగాలు భగ్నం చెయ్యడంతో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు ప్రజాస్వామ్యయుతంగా శాంతియుతంగా విద్యార్థి సంఘాలు సంఘీభావం తెలియజేయడం జరిగింది. అ విద్యార్థి సంఘాలపై కేంద్రప్రభుత్వం విచ్చల విడిగా లాఠీఛార్జ్ చేయించింది అందులో చాలా మందికి తీవ్రగాయాలయ్యాయి కాబట్టి దేశవ్యాప్తంగా రాజకీయ ప్రతిపక్షాలు కూడా ధర్నాలు చెయ్యడం జరిగింది. ఈ ఘటనకి సంబంధించి విద్యార్థి సంఘాలు ఈ రోజు ప్రైవేట్ గవర్నమెంట్ విద్యాసంస్థల బందుకి పిలుపునిచ్చాయి అందులో భాగంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలని కోరుతూ కొల్లపడకల్ గ్రామంలో విద్యాసంస్థల బందుకి కొల్లపడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కట్టెల రాజశేఖర్, విద్యార్థులతో నీట్ పేపర్ లీకేజీ గురుంచి క్లుప్తంగా వివరించడం జరిగింది. విద్యార్థుల మద్దతు కోరడం జరిగింది వాళ్లు కూడా సానుకూలంగా స్పందించి బందుకు సహకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పుల్లమొల్ల ప్రశాంత్,నందిగామ శ్రీకాంత్,కొమ్ము ఇంద్రకిరణ్ పాల్గొనరు,

## చేవెళ్ల సమస్యలపై కేంద్రం దృష్టి.. రక్షణ మంత్రికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినతి

రాజేంద్రనగర్, జులై 24 ( వార్త వేదిక సూర్య ) :



చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కేవీ రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం రోషన్‌దౌలా గ్రామ భూ యజమానులకు చెల్లించాల్సిన పరిహారం అంశంతో పాటు, నెక్నాంపూర్ నివాస కాలనీల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించేలా రక్షణ శాఖ భూమి మీదుగా 450 మీటర్ల రహదారి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి సంబంధించిన ఈ రెండు కీలక అంశాలపై మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరోసారి కేంద్రం దృష్టికి స్థానిక అంశాలను తీసుకెళ్లారు.

## విద్యతోనే భవిష్యత్ మనుగడ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

**ఒకేసారి 3 ఉద్యోగాలు సాధించిన సాయికిరణ్ కు...**

**టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ ఓం ప్రకాశ్ కు అభినందనలు**

మహేశ్వరం జులై 24 వార్త వేదిక సూర్య



చదువుతోనే జ్ఞానం, మంచి పేరు, సమాజంలో గుర్తింపు, కుటుంబ , ప్రతీ వ్యక్తి మనుగడ అద్భుతంగా ఉంటుందని లీడ్ ఇండియా అధినేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారం. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన బీడీల్ ఉద్యోగి రాణా ప్రతాప్ కుమారుడు అనేమోని సాయికిరణ్ ఒకేసారి 3 ప్రభుత్వ కొలువులు సాధించటం నేటి యువతకు ఆదర్శం, స్ఫూర్తిదాయకమని కేఎల్ఆర్, అన్నారు.

తుక్కుగూడ కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అండేకార్ సురేందర్ ఆధ్వర్యంలో సాయికిరణ్ ను ఘనంగా సన్మానించారు. తన సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు,

ఇన్ కంట్యాక్స్ సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఉద్యోగాలు రాగా... ఇన్ కంట్యాక్స్ లో చేరేందుకు సాయికిరణ్, సిద్ధమయ్యారు.

అనంతరం టీపీసీసీ ఎస్సీ సెల్ డిపార్ట్ మెంట్ కార్యదర్శిగా నియమితులైన కొంద్ర ఓం ప్రకాశ్ ను సన్మానించారు లక్ష్మారెడ్డి.

సోషల్ మీడియా, పార్టీ బాధ్యతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, అన్ని విభాగాల నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్

## మన చరిత్ర.. మన సంపద. మన ఊరు... మన బాధ్యత

### గడి కోట లో పురాతన బావిని కాపాడుకుందాం

మహేశ్వరం జులై 24 వార్త వేదిక సూర్య



అక్కన్న మాదన్న గోల్కొండ సుల్తాన్ల కాలంలోని అమరులైన తెలుగువారి మహనీయులు ప్రజల కోసం పరిపాలన కోసం నీటి వనరుల అభివృద్ధి కోసం కృషి చేసిన దాతలు.. భావితరాలకు సందేశంగా ఇవి మన మూలాలను గుర్తు చేస్తూ భవిష్యత్తు తరాలకు మన సంస్కృతిని పరిచయం చేస్తాయి సరైన గుర్తింపు లేక వాతావరణ మార్పుల వల్ల చాలా పురాతన కట్టడాలు దెబ్బతింటున్నాయి ఇలాంటి అపురూప సంపదను పాడు చేయకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత మహేశ్వరం గ్రామంలోని పెద్దలు యువకులు అందరము కలిసి నేడు ఉదయం 6:00 గంటలకి గడికోట ప్రాంగణంలోని ఈ యొక్క బావిని శుభ్రం చేద్దాం రండి కలిసికట్టుగా కృషి చేద్దాం మన చరిత్రను మన భవిష్యత్తును కాపాడుకుందాం అక్కన్న మాదన్న కాలంనాటి ఈ బావి మన మన గర్వం.

## బోనాల జాతరకు ముందస్తు పారిశుద్ధ చర్యలు చేపట్టాలి

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, జూలై 24(వార్త వేదిక సూర్య)

బోనాల జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మోండా డివిజన్‌లోని ప్రాచీన అమ్మవారి ఆలయాల వద్ద భక్తులకు, స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు పారిశుద్ధ చర్యలు చేపట్టాలని కోరారు. గత వారం మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచితకు చేసిన విజ్ఞప్తిని గుర్తు చేస్తూ, ఈరోజు బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్‌ను మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రం అందచేశారు. దినికి డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం శానిటేషన్ సమస్యలపై చర్చించారు. ప్రత్యేక శానిటేషన్ బృందాన్ని ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయడంతో పాటు, అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రాణాపాయం లో ఉన్న క్షతగాత్రున్నివైద్యశాలకు తరలింపు

వనపర్తి జులై 23( వార్తా వేదిక సూర్య ) :

రోడ్డు ప్రమాదం లో తీవ్రం గా గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి కి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సకాలం లో అండగా నిలిచి తన మానవత్వంను చాటుకున్నారు. కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామ సమీపం లో నార్లాపూర్ గ్రామ నివాసి కావలి మల్లేష్ ( తండ్రి కావలి చంద్రయ్య) శుక్రవారం రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో రోడ్డు పై పడి ఉండటాన్ని అటుగా వెళు న్న మంత్రి జూపల్లి కృష్ణారావు గమనించి వెంటనే తన వాహనాన్ని నిలిపివేసి ఎలాంటి ఆలస్యం చేయకుండా తన వాహనం లో గాయ పడి ఉన్న మల్లేష్ ను సమీప ఆస్పత్రికి తరలించారు. బాధితుడికి తక్షణ చికిత్సతో పాటు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు.

బాధితుడి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటి కప్పుడు సమాచారం అందించాలని వైద్యులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగం గా స్పందించి ప్రమాద బాధితుడికి సకాలం లో వైద్య సహాయం అందేలా తన మానవత్వము ను చాటుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ను ఈ సంఘటనను చూసిన పలువురు, బాధితుని కుటుంబ సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

### ఎల్‌నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులు నీటి సంరక్షణ పంటల సాగు అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

నాగర్ కర్నూల్ జులై 24 ( వార్తా వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలో ఐడీఓసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయంపై ప్రభావం, భూగర్భ జలాల లభ్యత, నీటి సంరక్షణ చర్యలు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

సమావేశంలో జిల్లాలో నమోదైన వర్షపాతం, సాధారణ వర్షపాతంతో పోలిస్తే లోటు, మండలాల వారీ పరిస్థితులు, భూగర్భ జలాల మట్టాలు, చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, గత ఏడాది సాగైన పంటలు, ఈ ఖరీఫ్ సీజన్ సాగు లక్ష్యాలు, రైతుల పంటల ఎంపికపై శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని తేలికగా తీసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో రైతులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ నిర్ణయాలు తీసుకునేలా మార్గనిర్దేశం చేయాలని చెప్పారు.

వర్షాభావానికి గురయ్యే అవకాశం ఉన్న మండలాలు, గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ శాఖ అంచనాలను రైతులకు వెంటనే చేరవేసి, వర్షపాతం, నేల తేమ, భూగర్భ జలాల లభ్యత ఆధారంగా సాగు సూచనలు అందించాలని తెలిపారు.

అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా పత్తి, కందులు, మినుములు, పెసలు, ఉలవలు, జొన్నలు, సజ్జలు, రాగులు, ఇతర చిరుధాన్యాలు, ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ పంటలు తక్కువ నీటితో మంచి దిగుబడి ఇవ్వడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని, భూసారాన్ని కూడా పరిరక్షిస్తాయని పేర్కొన్నారు.

## దర్మేంద్ర ప్రధాన్ కాదు పీఎం మోడీ రాజీనామా చేయాలి - బిఎస్పీ.

నాగర్ కర్నూల్ జులై 24 (వార్తా వేదిక సూర్య ):

నాగర్ కర్నూల్ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ అధ్యక్షతన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ సి.కళ్యాణ్, ఉమ్మడి జిల్లా జోన్ ఇంచార్జ్ అంతటి నాగన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ లు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజికి వ్యతిరేకంగా ఇ రోజు బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు - యుపి మాజీ సీఎం మాయావతి నాయకత్వంలో, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్, జిల్లా కార్యదర్శి బంకల దాస్, కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి, అచ్చంపేట్ అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు నీరటి రమేష్, నాయకులు భాస్కర్, అంజి, రాముడు, అర్జున్, వెంకటేష్ బిఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## తూడుకుర్తిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జులై 24 (వార్తా వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలోని తూడుకుర్తి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తూడుకుర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను పురోగతిని ప్రస్తుతం కొనసాగుతున్న పనులను పరిశీలించిన వారు, చేపడుతున్న పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలు,పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డితో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా పాఠశాల భవన సముదాయంలోని విద్యార్థుల తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, పరిపాలనా విభాగం, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు, అంతర్గత రహదారులు, విద్యుత్ సౌకర్యాలు, ప్రహరీ గోడ తదితర నిర్మాణ పనులను వివరాలతో ప్రభుత్వం రూపొందించిన మ్యాపును పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయా లేదా అనే అంశాలను స్వయంగా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ...., గురుకుల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థలను నిర్మిస్తోందన్నారు. నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి పనిని ఇంజినీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి



అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పట్టణ స్థాయి విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. తూడుకుర్తిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల భవనం పూర్తయిన తర్వాత విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని వసతులు ఒకేచోట లభిస్తాయని. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

అనంతరం అధికారులు నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, పూర్తయిన పనులు, మిగిలిన పనులు, వాటి పూర్తి గడువు తదితర అంశాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీకి వివరించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను కూడా వారి దృష్టికి తీసుకురాగా,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన, తాహసిల్దార్ తబితా రాణి, సంబంధిత శాఖల అధికారులు,ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండల కేంద్రంలో దేవాలయ భూముల వేలంపాటకు డిమాండ్ చేస్తూ ధర్నా



వనపర్తి జులై 23 ( వార్తా వేదిక సూర్య ) :

ఈరోజు వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఎండోమెంట్ భూముల పరిరక్షణ, పారదర్శకంగా వేలంపాట నిర్వహించాలనే డిమాండ్‌తో ఆందోళన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి తీన్మార్ మల్లన్న టీం హాజరై సంఘీభావం తెలిపింది. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద హిందూ వారాహి, భారతీయ జనతా పార్టీ (బీజేపీ), ఎంఆర్పీఎస్, హమాలీ సంఘం నాయకులు, కార్యకర్తలు కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ భూములను ప్రభుత్వం, ఎండోమెంట్ అధికారులు పారదర్శకంగా బహిరంగ వేలంపాట ద్వారా కౌలుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే దేవాలయ ఆదాయం దేవాలయ అభివృద్ధి, నిత్యపూజలు మరియు సంబంధిత అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రతినిధులకు దేవాలయ భూముల సమస్య, ప్రజల డిమాండ్లను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వనజక్క, రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్, జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్, హిందూ వారాహి వనపర్తి జిల్లా అధ్యక్షులు అరుణ్, జిల్లా కార్యదర్శి మహేష్ యాదవ్, బీజేపీ వనపర్తి జిల్లా వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, హమాలీ సంఘం అధ్యక్షులు మీసాల శ్రీను, కల్వకుర్తి మాజీ దళ కమాండర్ జనార్ధన్ (అలియాస్ ఎతం కృష్ణయ్య) తదితరులు పాల్గొన్నారు. త్వరలో హైదరాబాద్ లో ధర్నా చౌరస్తాలో మహధర్నా కార్యక్రమం జరగబోతుందని తెలపడం జరిగింది

## విద్యార్థుల భవిష్యత్తుకు ప్రీ ప్రైమరీ విద్య బలమైన పునాది



ప్రైమరీ తరగతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జులై 24 ( వార్తా వేదిక ) :

నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులను పరిశీలించి, తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన విద్యా వాతావరణం, చిన్నారులకు అందుబాటులో ఉంచిన ఆట వస్తువులు, బోధనా సామగ్రి, విద్యార్థుల హాజరు, బోధనా విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల నమోదు, తరగతుల నిర్వహణ, తల్లిదండ్రులతో సమన్వయం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ గ్రామంలో ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారులను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రీ ప్రైమరీ విద్య ద్వారానే చిన్నారుల్లో భాషా నైపుణ్యాలు, ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత పెంపొందుతాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ తరగతులను పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తూ, పిల్లలకు ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, కార్యకలాపాల ఆధారిత బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన బోధనపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని, ప్రభుత్వ విద్యపై విశ్వాసం పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలని, చిన్నారులలో చదువుపై ఆసక్తిని పెంపొందించి, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి తీసుకెళ్లేలా మొదటి నుంచే బలమైన విద్యా పునాది వేయాలని కలెక్టర్ సూచించారు.

శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రైవేటు పాఠశాలలపై ఉన్న ఆకర్షణ కారణంగా అనేక మంది తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు చేసి మరీ చిన్నారులను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని, ఈ పరిస్థితిని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రీ ప్రైమరీ తరగతులను ఆంగ్ల మాధ్యమంలో ప్రారంభించే నిర్ణయం తీసుకున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేటు స్థాయిలో నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై పూర్తి విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చేర్పించాలని ఎమ్మెల్సీ కోరారు. ముఖ్యంగా తూడుకుర్తి గ్రామం నుంచి ఒక్క విద్యార్థి కూడా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతి గ్రామస్థుడికి వివరించాలని అన్నారు.

అనంతరం నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఏటీసీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. కేంద్ర నిర్మాణానికి అనువైన స్థలం, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి, రవాణా సౌకర్యాలు, మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థలానికి సంబంధించిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి కేంద్రం ఏర్పాటుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఆర్డీవో అర్చన, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ తబితా రాణి, విద్యాశాఖ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి..

### ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి

### లైన్‌వాడ యూపీహెచ్‌సీలో సీపీఎం సర్వే

నల్లగొండ బ్యూరో, జులై 24 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ పట్టణంలోని లైన్‌వాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) లో ఖాళీగా ఉన్న డాక్టర్, కమ్యూనిటీ ఆర్గనైజర్, ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ తదితర పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లైన్‌వాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) ద్వారా నిర్వహిస్తున్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. ఇద్దరు డాక్టర్లు ఉండాల్సిన ఆసుపత్రిలో ఒక్క శాశ్వత డాక్టర్ కూడా లేకపోవడంతో, తాత్కాలిక డిప్యూటేషన్‌పై వచ్చిన డాక్టర్‌తోనే సేవలు కొనసాగుతున్నాయని, దీనివల్ల రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని తెలిపారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు కూడా ఖాళీగా ఉందన్నారు. అలాగే ఏఎన్ఎం, కమ్యూనిటీ ఆర్గనైజర్ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆరోగ్య సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ సుమారు 120 మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ, వారికి కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. నీటి సమస్య కారణంగా మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండి, ఆసుపత్రికి వచ్చిన వారే అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఎంపీపీఎస్ పాఠశాల ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుళ్లరాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ రూరల్ జులై 24 (వార్తా వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దముద్దునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంపీపీఎస్ పాఠశాలను ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , త్రిదండి చిన్న జీయర్ స్వామి కలిసి ప్రారంభించారు.చిన్న జీయర్ స్వామిజి పాఠశాల ప్రారంభించిన అనంతరం ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై పాఠశాల ప్రారంభాన్ని ఆనందంగా జరుపుకున్నారు. విద్యా రంగం అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును మరోసారి చాటుతూ, ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ చైర్మన్ సునేంద్ర ,కౌన్సిలర్స్,మండల అధ్యక్షులు,నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంత వసూళ్లపై సీపీఎం ఫిర్యాదు

వనపర్తి జులై 23( వార్తా వేదిక సూర్య ) :



పెబ్బేరు సంత లో టెండర్లు లేకుండా అక్రమంగా కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ ఆరోపించింది. జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం అందించారు. 2025 జనవరి నుంచి ఇప్పటివరకు రూ. 10.82 కోట్లు వసూలు చేయగా, పురపాలక సంస్థకు రావాల్సిన రూ. 5.50 కోట్లు జమ కాలేదని తెలిపారు.

## చదువే ఉన్నతికి మార్గం: డీఈవో

వనపర్తి జులై 23( వార్తా వేదిక సూర్య ) :



వనపర్తి పట్టణంలోని హరి జనవాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య మాట్లాడుతూ.. చదువు మనిషిని మహోన్నతంగా తీర్చిదిద్దుతుందని అన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాదని, సంకల్పబలంతో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు

## ఉప సర్పంచ్ ఫోరమ్ జనరల్

వనపర్తి జులై 23( వార్తా వేదిక సూర్య ) :

వనపర్తి జిల్లా ఉప సర్పంచ్ ఫోరమ్ నూతన కమిటీలో గోపాల్పేట మండలం చెన్నూరు ఉప సర్పంచ్ పానుగంటి మొగులాల్ జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి ఆయనను శాలువాతో సన్మానించారు. ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని మొగులాల్ డిమాండ్ చేశారు.

## కెటిఆర్ జన్మదిన వేడుకలు

దేవరకొండ జూలై 24 (వార్త వేదిక సూర్య):-

డిండి మండలం పరిధిలోని చెరుకుపల్లి గేటు వద్ద బీ .ఆర్.ఎస్ పార్టీ నాయకులు కెటిఆర్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ రాఘవ చారి, గిరమోని శ్రీను, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ రావు, మాజీ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్, కామేపల్లి భాస్కర్, కటిక బండ తండా సర్పంచ్ బాధ్య నాయక్, ఉప సర్పంచ్ విజయ్, అరుణ్, బాలాజీ నాయక్, పీర్ మహమ్మద్, భాసిత్, గొడుగు వెంకటయ్య మాజీ సర్పంచ్ పుల్ సింగ్, కొర్ర గోపాల్ , రమేష్, సురేష్, శంకర్ , సాయి కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొనారు

## నేరడ గొమ్మ మండల కేంద్రంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

దేవరకొండ జూలై 24 (వార్త వేదిక సూర్య):-

భవిష్యత్ తెలంగాణ రాష్ట్ర దిక్సూచి కెటిఆర్ గారి జన్మదిన వేడుకలు నేరడగొమ్మ మండలం కేంద్రంలో బి.ఆర్.ఎస్ నేరడగొమ్మ మండల పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వాడిత్య రమేష్ పాల్గొన్నారు బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాలయ్య, నరుడు మాజీ వైస్ ఎంపీపీ ఆర కంటి ముత్యాలమ్మ రాములు విజయ్ మాజీ సర్పంచ్ పలస వెంకటయ్య, తిమ్మాపురం గ్రామ సర్పంచ్ స్వాతి - ముత్యం, యాసనీ గోవర్ధన్ రెడ్డి, కుంభం వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ అరెకంటి రాములు, విజయ్, కేతేపల్లి నగేష్ మాజీ సర్పంచ్ చెన్న నాయక్ పేర్వాల, మాజీ ఎంపిటిసి వెంకటయ్య యువ అన్న యువజన నాయకులు మణి గౌడ్ చిన్న మునిగల్ మాజీ సర్పంచ్ సొమ్లు నాయక్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ గడ్డం రమేష్ పాల్గొన్నారు

## గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చెయ్యాలి

గట్టుప్పల.జులై24.వార్త వేదిక సూర్య:

తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన నాయకులను స్మరించుకుంటూ. మహబూబాద్ జిల్లా మానుకోట నుండి అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న కోరారు. ఆగస్టు 2 ప్రారంభమై 18 వరకు రాష్ట్రంలో జిల్లాలు తిరుగుతూ ఆగస్టు 8న నల్లగొండ జిల్లా కేంద్రం లో టిఎన్జీవో భవన్లో సభ జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాధగోని రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో

జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న హాజరై గీతన్నల చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. మండల అధ్యక్షుడు మాధగోని రామస్వామి మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 66
శనివారం
25, జూలై 2026



## 40వ డివిజన్‌లో హైమాస్ట్ లైట్ల ప్రారంభం...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 24(వార్త వేదిక సూర్య ): మహబూబ్‌నగర్ నగరంలోని 40వ డివిజన్‌లో స్థానికులు, వాహనదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన హైమాస్ట్ లైట్లను నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ సి.బి. పూజిత పాల్గొని హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. రాత్రి వేళల్లో వెలుతురు సమస్యను తగ్గించి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించేందుకు ఈ అభివృద్ధి పనిని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

# అడ్డాకల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటన

### పొన్నకల్‌లో రీ-సర్వే పనుల పరిశీలన -- తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష..



మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 24(వార్త వేదిక సూర్య ): అడ్డాకల్ మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటించి, పొన్నకల్ గ్రామంలో కొనసాగుతున్న నాన్-కెడస్ట్రల్ భూముల రీ-సర్వే పనులను పరిశీలించారు. అనంతరం అడ్డాకల్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి, మీ సేవ, సాధారణ దరఖాస్తులకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. పొన్నకల్ గ్రామంలో రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పొన్నకల్--రాచాల గ్రామాల మధ్య సరిహద్దు రేఖను మ్యాప్ ద్వారా పరిశీలించి, రాచాల, పొన్నకల్ గ్రామాల రైతులు, గ్రామస్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, గ్రామస్తుల సహకారంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలు, గ్రామస్తుల సందేహాలను వెంటనే నివృత్తి చేసి, పూర్తి అవగాహన కల్పించడం ద్వారా ఎలాంటి వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్‌కు, ఆలయం ముందు ఉన్న కోనేరు శిథిలావస్థకు చేరిందని గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు వివరించారు. కోనేరు పునర్నిర్మాణానికి సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి అశోక్, అడ్డాకల్ తహసీల్దార్ కె. శేఖర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్




## యువత రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది : మాజీ మంత్రి

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 24 (వార్త వేదిక సూర్య ): ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అణచివేత, దమనకాండకు నిరసనగా హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా డా. సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తమ భవిష్యత్తు, న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు, యువతకు సంఘీభావం ప్రకటించారు. దేశంలో యువత, విద్యార్థులకు భరోసా కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతోనే విద్యార్థులు, యువత రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దేశ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, వారి న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తూ కలిసి నడుస్తామని డా. సి. లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.



## ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలే లక్ష్యం

### కోయిలకొండ పోలీస్ స్టేషన్ తనిఖీలో జిల్లా ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 24 (వార్త వేదిక సూర్య ): కోయిలకొండ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ సందర్శించి స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.

అలాగే నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలతో సత్సంబంధాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ తనిఖీలో కోయిలకొండ ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యూనిఫాంల కుట్టింపు వేగవంతం చేయాలి

### ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా..



మహబూబ్‌నగర్, జూలై 24(వార్త వేదిక సూర్య ): జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీల విద్యార్థులకు యూనిఫాంల కుట్టింపు పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యాశాఖ, డీఆర్‌డీఓ అధికారులు సమన్వయంతో స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టిస్తున్న యూనిఫాంల పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనిఫాంల నాణ్యతను సంబంధిత ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ సమీక్షలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సంయుక్తంగా కంటింజెన్సీ ప్రణాళికలు రూపొందించి, ప్రతి మండలంలో సుమారు 5 వేల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు లక్ష్యంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆగస్టు 15 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలో మాస్టర్ క్లాత్ కట్టర్లను గుర్తించి నియమించడం, వస్త్రాల కట్టింగ్ ప్రక్రియను వేగవంతం చేసి టైలర్లకు అందజేయాలని ఆదేశించారు.

అలాగే ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, అవసరమైన విత్తన నిల్వలు సిద్ధంగా ఉంచాలని ప్రధాన కార్యదర్శి అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి గోవినాయక్, జిల్లా ప్రధాన ప్రణాళిక అధికారి రవీందర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అల్లర్ల వెనుక విదేశీ కుట్రలు ఉన్నాయి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు..

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 24(వార్త వేదిక సూర్య ):




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షాద్నగర్ బీజేపీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.దేశంలో అల్లర్ల వెనుక విదేశీ కుట్రలు ఉన్నాయని, ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలకు విదేశాల నుంచి నిధులు, భోజనాలు వస్తున్నాయని ఆరోపించారు. "కాక్రోచ్ జనతా పార్టీ" వెనుక నక్సలైట్లు, అసాంఘిక శక్తులు ఉన్నాయని విమర్శించారు. అలాగే, బీఆర్ఎస్ పాలనలో గ్రూప్-1, ఇంటర్ ప్రశ్నాపత్రాల లీకేజీల సమయంలో 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా కేటీఆర్ స్పందించలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ రాజకీయంగా కలిసి పనిచేస్తున్నారని ఆరోపిస్తూ, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

### -మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ జూలై 24 (వార్త వేదిక సూర్య):- "మార్పు.. మార్పు.." అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సమైక్య పాలన నాటి విద్యుత్ సమస్యలను మళ్లీ తెలంగాణ రైతులపై మోపిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. శుక్రవారం కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట రైతులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదేనని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కోతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని, రైతులు వరి నాట్లు వేస్తున్న కీలక సమయంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల వ్యవసాయ పనులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అంతరాయాల కారణంగా తాగునీటి సరఫరాపైనా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.రైతుల సాగు అవసరాలు, ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ కోతలను పూర్తిగా నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడ్డగోలు విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతుండగా, మరోవైపు లో-వోల్టేజ్ సమస్యలతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తూ ఆందోళనలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాను వెంటనే అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.అనంతరం కరెంట్ డి ఇ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి,మండలాల మాజీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, రామావత్ దాస్రు నాయక్,రాజీనేని వెంకటేశ్వర్ రావు, దంతం చంద్రశేఖర్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,చింతపల్లి సుభాష్, బొడ్డు గోపాల్ గౌడ్,రెటీనేని ముత్యపు రావు,కేసాని లింగా రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, జార్పుల లోక్య నాయక్, గాజుల ఆంజనేయులు,ముక్కమల్ల బాలయ్య ,కేతావత్ రవీందర్, మునగాల అంజి రెడ్డి,యాసాని రాజవర్ధన్ రెడ్డ,గుండెబోయిన లింగం యాదవ్,సర్పంచులు, కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'క్యాచ్ ది రైన్' పై ప్రజల్లో అవగాహన పెంపు.. ప్రతి ఇంటిలో వర్షపు నీటి ఇంకుడు గుంతల ఏర్పాటు చేయాలని పిలుపు

నల్లగొండ బ్యూరో, జూలై 24 (వార్తా వేదిక సూర్య ) వర్షపు నీటిని వృథా కాకుండా సంరక్షించి, భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "క్యాచ్ ది రైన్ -- వేర్ ఇట్ ఫాల్స్, వెన్ఇట్ఫాల్స్" కార్యక్రమంలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

"వర్షం ఎక్కడ పడితే అక్కడే, ఎప్పుడు పడితే అప్పుడే ఒడిసిపట్టాలి" అనే సందేశంతో పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీటిని డ్రైన్ల ద్వారా వృథాగా వెళ్లనీయకుండా, ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి ఇంకుడు గుంతలు (రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ ) ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని మెప్మా రిసోర్స్ పర్సన్స్ ప్రజలకు వివరించారు. వర్షపు నీటిని రీచార్జ్ చేయడం, నిల్వ చేయడం, అవసరానికి అనుగుణంగా పునర్వినియోగం చేసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా పొదుపు సంఘ సభ్యులు, ప్రజలు, ఇంటి యజమానులు ప్రతి ఇంటిలో స్థలాన్ని బట్టి వర్షపు నీటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే మెప్మా రిసోర్స్ పర్సన్స్ తమ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించి, ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రోత్సహించాలని కోరారు. శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు 04 వ డివిజన్ రామ్ నగర్, 06 వ డివిజన్ ఎ. ఆర్. నగర్ , 11 వ డివిజన్ మామిళ్ల గూడెం, 39 వ డివిజన్ గాంధీ నగర్ ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వర్షపు నీటి సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు, భూగర్భ జలాల పరిరక్షణ అవసరం, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, మహిళా పొదుపు సంఘ సభ్యులు పాల్గొని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో కూడా నగరంలోని అన్ని డివిజన్లలో ఇదే తరహా అవగాహన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

### బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్

నల్లగొండ బ్యూరో, జూలై 24 (వార్తా వేదిక సూర్య ) నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జ్ వట్టేపాక యాదగిరి, మామిడి స్టాలిన్, కత్తుల కాన్షిరామ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ రవి శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజక వర్గ నాయకులు మర్రి శోభా,పట్టాల దినేష్,మధు యాదవ్, సుభాస్ చంద్రబోస్,గ్యార శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కలిసి సన్మానించిన సింగిల్ విండో చెర్మెన్

గట్టుప్పల.జులై 24.వార్త వేదిక సూర్య: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సీతా పాండు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన చండూర్ సింగిల్ విండో చెర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు వీరితో పాటు నామని బుచ్చయ్య, చేరుపల్లి చంద్రమోలి,మాధగని సత్తయ్య, పాల్గొన్నారు

## నల్గొండ రామగిరి ఐ.ఎన్.టి.యు.సి మహిళా కార్యవర్గ సభ్యురాలుగా రామగిరి కవిత నియామకం

నల్లగొండ బ్యూరో, జులై 24 (వార్తా వేదిక సూర్య )




నల్గొండ లోని రామగిరి కి చెందిన రామగిరి కవితను ఐ.ఎన్.టి.యు.సి కాంగ్రెస్ మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలుగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు గోలి శ్రావణి రెడ్డి నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డి మాట్లాడుతూ, ఐఎన్‌టీయూసీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంతో పాటు కార్మికులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేయాలని కార్యవర్గ సభ్యురాలు రామగిరి కవితకు సూచించారు. రామగిరి కవిత మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సంజీవరెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ శ్యామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్, నాయకుడు అమ్మంటి సోమన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి , నార్కెట్‌పల్లి అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి అందరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

గ్రామంలోని కార్మికులు, మహిళలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని రామగిరి కవిత పేర్కొన్నారు.

# బి ఎల్ వో ల పై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### కష్టపడి పనిచేస్తున్న బిఎల్ఓల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సుభాష్ విగ్రహం దగ్గర నిరసన



నల్లగొండ బ్యూరో, జులై 24 (వార్తా వేదిక సూర్య ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఎల్వోలు డ్యూటీలు చేయరని, వారికి కూర్చున్న, నిద్రపోయిన వేతనం అకౌంట్ లో వచ్చి పడుతుందని అవహేళన చేస్తూ బహిరంగ సభలో మాట్లాడడం బాధాకరం, ఆ వ్యాఖలను వెనక్కు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ అవుట రవీందర్ డిమాండ్ చేశారు.

శుక్రవారం బిఎల్వోల పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల కు నిరసనగా నల్లగొండ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బి.ఎల్.ఏ లకు ఉత్తేజమైన స్పీచ్ ఇవ్వాలనుకుంటే ఇవ్వండి కానీ బి. ఎల్.ఓ లను బలి పశువులుగా చేస్తూ పనిచేసే వారి పైన అవాకులు చవాకులు విసురుతూ చలోక్తులు మాట్లాడడం ఒక బాధ్యత హితమైన స్థాయిలో ఉన్న వారికి ఇది ఎంత మాత్రం తగదని అన్నారు. 84% వరకు ఓట్ల ప్రక్షాళన బిఎల్వోలు చేయకుండా మరి ఎవరు చేశారు ? సీఎం సభలో ప్రస్తావించి ఉంటే బాగుండేది. పని చేసే వారిని ప్రోత్సహించకుండా నిరాశపరచడం, నిండు సభలో నిందలు వేయడం ఎంతవరకు సమంజసం ? కనీస వేతనాలు లేకుండా గౌరవ వేతనాలతో పనిచేస్తున్న అంగన్వాడి, ఆశ, ఆర్పి, వివో ఏ లకు ఎలాంటి అదనపు వేతనం చెల్లించకుండా బి ఎల్ ఓ లు గా అదనపు పని చేయించుకుంటు మూడవ తేదీ బ్యాంకులో వేతనాలు పడుతున్నాయి అనడం అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల మొత్తం కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత వర్కింగ్ ప్రెసిడెంట్ కే.సునంద.పాదూరి లక్ష్మి మనిరూప. యాదమ్మ. జి కృపావతి. కే. సరోజ. రేణుక. రాసిన అరుంధతి. అనిత. పల్లవి. విజయ్ కుమారి. జి పద్మ.తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఎల్ఓల నిరసన

నల్లగొండ బ్యూరో, జులై 24 (వార్తా వేదిక సూర్య ) ఇటీవల కొడంగల్‌లో జరిగిన ఒక సమావేశంలో సి.ఎం. రేవంత్ రెడ్డి బీఎల్ఓల పట్ల అనుచితంగా మాట్లాడడాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఎల్ఓలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము మహిళలమై ఉండి ఎన్నో బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నా తమను అవమానించేలా మాట్లాడటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొడంగల్‌లో జరిగిన ఒక సమావేశంలో సి .యం . రేవంత్ రెడ్డి బీఎల్ఓల పట్ల అనుచితంగా మాట్లాడడాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఎల్ఓలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ శుక్రవారం నల్గొండ ఆర్ .డి .ఓ . కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తూ మాతాశిశు సంరక్షణలో భాగంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు.

దీనితో పాటు ప్రభుత్వానికి సంబంధించిన రెండు వేర్వేరు మొబైల్ యాప్‌లలో నిరంతరం డేటాను అప్‌లోడ్ చేస్తూ విధులను నిర్వర్తిస్తున్నామని గుర్తు చేశారు.ఇంత కష్టపడి పనిచేస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రి, మంత్రి బీఎల్ఓలు బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం లేదని, కేవలం జీతాలు, సంక్షేమ పథకాలు తీసుకుంటూ నిర్లక్ష్యం వహిస్తున్నారని మాట్లాడటం తమను తీవ్రంగా గాయపరిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలు తమపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ చేశారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం


### వాసవి మాత అనుగ్రహంతో ఉన్నత పదవులు అధిరోహించాలి.

దేవరకొండ ,జూలై 24 ( వార్త వేదిక సూర్య ):-




శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు( రాము) సుధాకర్, కోశాధికారిగా ఎన్నికైన పాంపాటి శ్రీధర్ లను శుక్రవారం కొండమల్లేపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలోవేద పండితులతో ఆశీర్వచనం అందించారు. అమ్మవారి ఆశీర్వాదంతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. బండారు సుధాకర్, పాంపాటి శ్రీధర్ లు ఆలయ కమిటీ సభ్యులకు, ఆర్యవైశ్య సంఘం సభ్యులకు, కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల దనయ, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, నీల లక్ష్మయ్య, రాచమల్ల నరసింహ, తెరాట్పల్లి విటల్, ముచ్చర్ల కర్ణాకర్, తడకమళ్ళ శ్రీనివాస్, పరమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పర్యటనలో
# జేబుదొంగల హల్‌చల్




**మోత్కూరు, జూలై 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం చేసిన పర్యటన లో బాగంగా జేబుదొంగలు హల్‌చల్ చేశారు. మంత్రి పర్యటనకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకుల రద్దీని ఆసరాగా చేసుకొని గుర్తుతెలియని వ్యక్తులు జేబుదొంగతనాలకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. మోత్కూరు మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న రాజన్నగూడెంబిబి మోత్కూరు రహదారి పనులను పరిశీలించారు. అనంతరం మండలంలోని దత్తప్పగూడెంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుమారుడి మృతితో బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చారు.. ఈ సందర్భంగా మంత్రికి స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేస్తూ స్వాగత పలికారు. ఈ సందర్భంగా ఒక్కసారిగా పెద్దఎత్తున జనం ఒకే దగ్గరకు చేరడంతో జేబుదొంగలు వారి చేతులకు పని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ఓ పి.సి.సి. రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ, మంత్రి వచ్చిన సమయంలో ఒక్కసారిగా అందరూ ఒకే చోటికి చేరడంతో తీవ్ర రద్దీ ఏర్పడిందని. ఆ సమయంలో ఎవరు ఎక్కడ ఉన్నారో కూడా గుర్తించలేని పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం తన జేబులో ఉన్న రూ.7 వేల నగదు కనిపించలేదని గుర్తుతెలియని వ్యక్తులు డబ్బు ఎత్తుకెళ్లారని తెలిపారు.




## 22వ వార్డు అభివృద్ధి కార్యాలయం ప్రారంభం



**భువనగిరి టౌన్ జూలై 24,వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఏర్పాటు చేసిన వార్డు అభివృద్ధి కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రారంభించడం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ వారి సౌకర్యార్థం కార్యాలయం ఏర్పాటు చేసిన కౌన్సిలర్ ని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి, వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. గ్రంథాలయ చైర్మన్ అవేజ్ ఉల్ రహమాన్ చిస్తీ, మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పిసిసి డెలిగేట్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు చల్ల కిషోర్, బుషపక మనీష్, తోట కార్తీక్, జాలిగం శివ, నర్సమ్మ, కోళ్ల ప్రవీణ్, బిక్షపతి, పల్లెర్ల రాములు, శివతేజ, బర్రె వరుణ్, సంతోష్, మహేందర్, యాదగిరి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఘనంగా జన్మదిన వేడుకలు




**భువనగిరి టౌన్ జూలై 24,. (వార్త వేదిక సూర్య ):** పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు, అలాగే పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఖు= సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. పేదలు, అనాథలు, వృద్ధుల పట్ల మానవతా దృక్పథంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దీ=ా యువ నాయకులు గుజ్జ పవన్, ఎం.డి. వసీం, ఎం.డి. అంజాద్, ఎండ్ల శ్రీనివాస్, వెంకటేష్, శ్రావణ్, ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**- మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**




**వలిగొండ:జులై 24 (వార్తా వేదిక సూర్య ):** ఖనీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా, దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్‌టిఏ ను రద్దు చేయాలని, ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన దాడులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని, దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని అన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్‌టిఏను రద్దు చేసి పారదర్శకమైన, విశ్వసనీయమైన పరీక్షల నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువతపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ ఆ ఘటనలపై నిష్పాక్షికంగా,పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వెంటనే వెనక్కి తీసుకొని, రాష్ట్రాల హక్కులను పరిరక్షించే ప్రజాస్వామ్య, సమాన విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే, నీట్ పేపర్ లీకేజీ కారణంగా మనస్థాపానికి గురై మరణించినట్లు పేర్కొనబడుతున్న 20 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున నష్టపరిహారం అందించడంతో పాటు, వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చీఖ× మండల అధ్యక్షులు సాయి, నాయకులు బత్తిని మధు,కార్తీక్,ాఖీ× నాయకులు నాగిళ్ల కార్తీక్,చంద్ర,వరికుప్పల ఉదయ్,భువనగిరి సాయి మరియు ఏఐవైఎఫ్ మండల నాయకులు కనకపోయిన నందు, ఏఐఎస్ఎఫ్ కోకన్వీనర్ కన్నబోయిన శివసాయి, తోటదుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే పై రైతులకు అవగాహన



**మోత్కూరు. జూలై 24 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న భూముల రీ సర్వే పై రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మోత్కూరు మండలంలోని పనకబండ, ముషిపట్ల గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూశాఖ అధికారులు రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి. జ్యోతి మాట్లాడుతూ భూ రీ సర్వేలో భాగంగా మొదటగా రెవెన్యూ గ్రామాల సరిహద్దులు, ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం, చెరువులు, కుంటలు సర్వే జరుపుతామని అనంతరం పట్టా భూములు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా తేదీలు నిర్ణయించి భూముల రీ సర్వే చేస్తామన్నారు.రైతులు భూముల రీ సర్వే కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు లోతుకుంట రేణుక అనిల్ కుమార్, పైళ్ల నర్సిరెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి వద్దేమాన్.కీర్తి, ఆర్ ఐ ఇంద్ర కుమార్, సర్వేయర్ ఖాజా ఫరీదు-ద్దీన్, జిపిఓ ప్రవీణ్ కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కక్కిరేణి పాఠశాలలో అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథులు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య**



**రామన్నపేట, జూలై 24 ( వార్తా వేదిక సూర్య) :** బాలబాలికల భద్రత ఎంతో అవసరమని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని కక్కిరేణి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ప్యానల్ అడ్వకెట్ కూనూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ప్రాథమిక విధులు, బాలల రక్షణ, బాలల హక్కులు, సేఫ్ టచ్ -- అన్‌సేఫ్ టచ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణ, విద్య ప్రాధాన్యత మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి విద్యార్థి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, పారా లీగల్ వాలంటీర్ కె.యాదయ్య, పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రాజన్ బాబు, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి కె.విద్యా రాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సి.హెచ్. ప్రభావతి, సర్పంచ్ సి.హెచ్. మధురవేణి, సామాజిక కార్యకర్త వి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు ధర పెరుగుదలను కార్మికులపై రుద్దడం అన్యాయం

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్**




**భువనగిరి టౌన్ జూలై 24, వార్త వేదిక సూర్య :** భువనగిరి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఏఓ అంజి రెడ్డి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో ఒక్క కోడిగుడ్డుకు రూ.6 మాత్రమే కేటాయిస్తుండగా, ప్రస్తుతం మార్కెట్‌లో కోడిగుడ్డు ధర రూ.8.00 వరకు ఉందని తెలిపారు. దీంతో ఒక్కో కోడిగుడ్డుపై రూ.2.00 వరకు అదనపు భారం వంట కార్మికులపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నెలకు 3వేల వేతనంతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, పెరిగిన ధరల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడిగుడ్డు ధరను సవరించి, అవసరమైన నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీ మేరకు మధ్యాహ్న భోజన వంట కార్మికులకు నెలకు రూ.10,000 వేతనం, సామాజిక భద్రత కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీలోపు బిల్లులు, వేతనాలు చెల్లించాలని, వంట సామగ్రి, గ్యాస్ తదితర అవసరాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం నాయకులు రాజమణి, బుచ్చయ్య, శ్యామ్, గీత, బాలమణి, నీలమ్మ, పుష్ప, లలిత, అరుణ, రాజమణి, అండాలు, వాణి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట జూలై 24( వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ ఐటీ శాఖ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి50 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది భగవంతుని దయతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ఇంద్రపాలానగరం సిరిపురం సర్పంచులు గర్దాస్ విక్రమ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రేఖ యాదయ్య బందెల యాదయ్య ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ఎస్కే చాంద పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు కూనూరు ముత్తయ్య మిర్యాల మల్లేశం బాలగోని నరసింహ బొడ్డు అల్లయ్య లవణం రాము రవ్వ నరసింహ ఆవుల నరేందర్ జెట్టి శివప్రసాద్ మామిళ్ళ కుమార్ బుర్ర శ్రీశైలం నల్ల సైదులు గాదె శంకర్ కట్ట భాను శ్రీ రాస వెంకటేశ్వర్లు మోటి రవీందర్ గర్దాస్ కరుణాకర్ ఎండి అజాజ్ ఖాన్ లవణం ఉపేందర్ నక్క శంకరయ్య లింగారావు బొడ్డుపల్లి రాజు చిప్పలపల్లి రవి నోముల లింగస్వామి బాసాని రాజు బీరం రాజిరెడ్డి మేడబోయిన మహేష్ గట్టు రాములు సంగిశెట్టి శివ రేమిడాల వెంకన్న వంగాల సాయి సంఘీ ఐలయ్య కొమ్మనగోని రమేష్ మోటే నరేష్ గంగాదేవి జంగయ్య నోముల పెద్ద శంకర్ ఏషబోయిన బిక్షం కోసనీ అంజయ్య గట్టు సోములు రాము అంజయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కల్లుగీత కార్మికుల హక్కులకై జరిగే గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

**- గాజుల ఆంజనేయులు**
**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ**



**రామన్నపేట జులై 24 (వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట మండల కమిటీ సమావేశం కూనూరు మల్లేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గాజుల ఆంజనేయులు రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై

ఆగస్టు 2 నుండి 18 వరకు మానుకోట నుండి ట్యాంక్ బండ్ వరకు కల్లుగీత అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కొనసాగుతుందని ఆ దిశలో భాగంగా ఆగస్టు 9 ఆదివారం రామన్నపేటకు వస్తున్న బస్సు యాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ జయప్రదం చేయాలని కోరుతూ బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలకు గురైన కార్మికులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని, కల్లుగీత వృత్తి రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక విధానాలు రూపొందించి నిధులు కేటాయించాలని, కల్లుగీత కార్మికులకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని, గీత కార్మికులకు ప్రభుత్వ బీమా కల్పించాలని, ప్రమాదంలో మరణించిన గీత కార్మికునికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆసరా పెన్షన్ 4000, వికలాంగులు అయిన కార్మికునికి 6 వేల రూపాయలకు పెంచి పెన్షన్ ఇవ్వాలని, వృత్తి సామాగ్రి, భద్రత సామాగ్రి మరియు ద్విచక్రవాహనం ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, మునికుంట్ల లెనిన్, మండల కమిటీ సభ్యులు పబ్బు సత్తయ్య, పబ్బు వెంకన్న, పబ్బు శేఖర్, గంగాదేవి అంజయ్య, పల్సం కనకయ్య, పల్లె సత్యం, పబ్బు స్వామి, కూనూరు మహేష్, బావండ్లపల్లి సత్యం, కూనూరు అంజయ్య, సుర్వి నవీన్, గోపగోని శంకరయ్య, గంగాపురం గోపాల్, గోపగోని వీరస్వామి, కమ్మగాని అశోక్, వీరమల్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటసాగులో వైవిధ్యీకరణను పాటించాలి



**మోత్కూరు, జూలై 24, ( వార్త వేదిక సూర్య):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో వైవిధ్యీకరణ పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి వద్దేమాన్ కీర్తి కోరారు. శుక్రవారం మండలంలోని సదర్శపురం, పొడిచేడు,పనకబండ,ముషి పట్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ ని నో ప్రభావం, ప్రత్యామ్నయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు జి. కళ్యాణి, ఆర్.సింహ ప్రసాద్, జి.సోమప్ప తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చెరువుగట్టులో అన్నధానం



**మోత్కూరు, జూలై 24 (వార్త వేదిక సూర్య):** మాజీమంత్రి, బి.ఆర్.ఎస్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మెన్ కోక బిక్షం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు దేవాలయ భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి గణేష్ పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడు రాములుకు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, జూలై 24 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వంగరి రాములును మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, ముషిపట్ల సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**మోత్కూరు, జూలై 24 ( వార్త వేదిక సూర్య):** నీట్ 2026 కృష్ణ పత్రం లీక్ , ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్ నిరసనగా రాష్ట వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా శుక్రవారం మోత్కూరులో ఎన్ ఎస్ యు ఐ. ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు పల్లపు లేవి మాట్లాడుతూ నీట్ పరీక్ష లో జరిగిన అవకతకలపై ఢిల్లీలో ప్రజాస్వామ్య బద్ధంగా చేస్తున్న ఉద్యమకారులపై లాటి చార్జ్ చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థులకు గొంతు అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, న్యాయ-ంమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 66 || శనివారం జులై 25, 2026 ||




# రాజన్నగూడెం- మోత్కూరు రోడ్డు పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలి

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**మోత్కూరు, జూలై 24( వార్త వేదిక సూర్య):** రాజన్న గూడెం బి మోత్కూరు రోడ్డు పనులు నెలరోజుల్లో పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమా ట్రోఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అధ్వానంగా ఉన్న రాజన్న గూడెంబిబి మోత్కూరు రోడ్డును ఆయన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఎంపీ గా ఉన్న సమయంలో ఈ రోడ్డు మంజూరు చేశానని... ఈ రోడ్డు పనులు ఇంకా పెండింగ్ ఉండటం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ పనులను 28 నుంచి ప్రారంభించి నెల రోజులలో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా జ్యోతిరావు పూలే చౌరస్తా నుంచి ముశిపట్ల మీదుగా దత్తప్పగూడెం వరకు డబల్ రోడ్డు , రహీంఖాన్ పేట నుండి కూరెళ్ళ మీదుగా రాఘవాపురం వరకు 6కి.మీ రోడ్డును బి.టి.రోడ్డును డబల్ రోడ్డుగా నాణ్యతగా చేపట్టాలని సూచించారు. మోత్కూరు అంబేద్కర్ చౌరస్తా నుంచి అనాజిపురం వైపు వెళ్ళే రహదారి విస్తరణ పనులను వెంటనే అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు పనులు కోటి ,రెండుకోట్ల రూపాయలు వెచ్చించిన అందుకు తాను 24గంటలలో డబ్బులు చెల్లించేలా చొరవ తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న ఈ రహదారి గుండా వెళ్తుంటే వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే నలుగురు,ఐదుగురు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోవడం అంతంత్య బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పై పనుల్లో ఎలాంటి జాప్యానికి అవకాశం ఇవ్వకుండా వేగవంతంగా నెల రోజుల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి ఇదే అనుకూల సమయమన్నారు. మొదటగా రోలింగ్ పనులను వెంటనే పూర్తి చేసి, బీటీ రోడ్డు నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు. ప్రతిరోజు రహదారి పనులను పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసి బాధ్యత అధికారులేదేనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల రాములు, మొగుళ్ల అనురాధ,గనగాని శైలజ నర్సింహా, కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్,పిసిసి రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, వివిధ గ్రామాల సర్పంచులు మునుకుంట్ల నీలకంఠం,జిట్టా సైదు లు, పైళ్ల నర్సిరెడ్డి,బండ రమ విజయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరాసానపల్లి సందీప్, ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ , నాయకులు షాకీర్ రమేష్ ఆర్ అండ్ బి అధికారులు ఈ ఈ సరిత, డి.ఈ. సురేందర్, ఏ.ఈ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను వారికే అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలి



**మోత్కూరు, జూలై 24( వార్త వేదిక సూర్య):** గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 2023 లో మోత్కూరు మండల జర్నలిస్టులకు మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి దగ్గరలో ఉన్న 151 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో 1.20 ఎకరాల స్థలంలో ఇళ్లస్థలాలను కేటాయించిందని, ఈ భూమిని జర్నలిస్టులకు అప్పజెప్పే విధంగా చర్యలు తీసుకోవాలని మండల జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఈ మేరకు మోత్కూరు మండల పర్యటనకు వచ్చిన రోడ్డు భవనాలు, సినిమా ట్రోఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి రాజన్నగూడెంలో మండల జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు కేటాయించిన భూమిని జర్నలిస్టులు వెళ్లకుండా కొంతమంది అడ్డుకుంటున్నారని, ఈ భూమిని తమకు అప్పజెప్పే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి అక్కడే ఉన్న ఆర్డీవో కృష్ణారెడ్డికి ఈ స్థలాలను జర్నలిస్టులు చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎస్. ఎన్.చారి, కాగితాల నర్సిరెడ్డి,ఎలిమినేటి జహంగీర్, మోత్కూర్ ప్రదీప్ శర్మ, డబ్బేటి సోంబాబు, ఆకవరం శ్రీనివాసచారి,గుంటి అయిలయ్య ,సైమన్ ,మాశెట్టి వెంకన్న,,చేపూరి అనిల్,గుండు ప్రసాద్,బోడిగే శ్రీహరి,కూరెళ్ళ వెంకన్న,అవిశెట్టి యాదగిరి, పంగ నర్సింగ్ రావు, కూరెళ్ళ వెంకన్న ,రాకేష్ పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**యాదగిరిగుట్ట జులై 24 (వార్త వేదిక సూర్య) :** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంతోపాటు రైల్వేస్టేషన్ సమీపంలో గల సహృదయ అనాధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరిలు మాట్లాడుతూ, కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆరె శ్రీధర్, వాసం రమేష్, ముక్కెర్ల సతీష్ యాదవ్, బండ రామస్వామి, కొన్యాల నరసింహారెడ్డి, కర్రె చంద్రశేఖర్, అంకం నరసింహ, దండమైన వీరేశం, సుధగాని ఉదయ్, నజీర్, యాకూబ్, కర్రె లింగం తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం పాలక వర్గానికి పల్లెర్ల సొసైటీ బృందం శుభాకాంక్షలు



**ఆత్మకూరు (ఎం), జూలై 24, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో మోత్కూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేనేత సహకార సంఘ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సొసైటీ ప్రతినిధులు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వంగరి రాములును, ఇతర పాలక వర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం, కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, కోశాధికారి సాయిని పురుషోత్తం, డైరెక్టర్లు గుర్రం మల్లేష్, వట్నాల వెంకటేష్, రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

**- మోత్కూరును సెక్యూరిటీ పట్టణంగా తీర్చిదిద్దాలి**
**-- సిఐ.సి.వెంకటేశ్వర్లు**



**మోత్కూరు, జూలై 24 (, వార్త వేదిక సూర్య);,** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని మోత్కూరు సిఐ సి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో కిరాణా అసోసియేషన్ సభ్యులకు సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేను సైతం కెమెరాలతో పాటుగా కమ్యూనిటీ కెమెరాలకు సహకరించాలన్నారు.. మోత్కూరు పట్టణంలో సీసీ కెమెరాలు విరివిగా ఏర్పాటు చేసి సెక్యూరిటీ పట్టణంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకారం అందించాలని, మనతో పాటుగా పదిమందికి సహాయం చేసిన వారవుతారన్నారని వివరించారు.వివిధ రకాల వర్తక, వ్యాపార సంఘాలు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతగా మోత్కూరు సెక్యూరిటీ కౌన్సిల్ గా ఏర్పాటై నిఘా వ్యవస్థలకు తోడ్పాటు అందించాలన్నారు. సీసీ కెమెరాలతో నేరాల సంఖ్య చాలా తగ్గుతుందని, ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అందరి సహకారంతో ముందు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ కుమార్, ఏఎస్ఐలు వెంకన్న, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహా, కానిస్టేబుళ్లు నవీన్, శివకుమార్ కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు సోమ సంతోష్ కుమార్, కోశాధికారి బుక్క కమలాకర్, గౌరవ సలహాదారులు గౌరు చంద్రశేఖర్, గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సోమ సందీప్, బుంగపట్ల కృష్ణ, పూల పెద్దిరాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య , కిరాణం అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, మాశెట్టి వెంకన్న, బీసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో "ఆపరేషన్ ముస్కాన్" కన్వర్జెన్స్ సమావేశం




**భువనగిరి టౌన్ జూలై 24 వార్త వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, భువనగిరి ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్‌ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, తప్పిపోయిన మరియు సంరక్షణ అవసరమైన చిన్నారులను గుర్తించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం, అలాగే సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు . చిన్నారుల భద్రత, సంక్షేమం కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సీఐ హనుమంత్ నాయక్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ శ్జయశ్రీ, సీడబ్ల్యూసీ సభ్యులు దశరథ, ఎన్జీవో ప్రతినిధి సోమ నర్సయ్య, భరోసా ఎస్ఐ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు





**చౌటుప్పల్ జూలై 24 వార్త వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపూర్ ఆందోల్ మైసమ్మకు ఆలయంలో శుక్రవారం పుట్టినరోజు వేడుకలు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెట్లు నాటి గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ లోని కెసిఆర్ తనయుడు కేటీఆర్ 50 జన్మ దినం సందర్భంగా దండు మల్కాపురంలోని ఐటీ ఐటీహబ్ దగ్గర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతు కళ్ళల్లో ఆనందం చూస్తే తనయుడు రాష్ట్ర యూత్ యువత భవిష్యత్తుకు ఐటీ రంగాన్ని బలోపేతం చేసి రాష్ట్ర ప్రజలకు ఉపాధికి కృషిచేసిన నాయకుడు రాష్ట్రం గర్వపడే విధంగా విశ్వ నగరంగా అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు మునుగోడు నియోజకవర్గానికి ఐటీ పార్కు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలోకి రావాలి కావాలి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలి విదేశాల నుండి పెట్టుబడులు రాష్ట్రకి రావాలి రాష్ట్రంలో ఐటి ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కావాలంటే కేటీఆర్ సమర్థమైన నాయకుడు రాష్ట్ర ప్రజలకు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ నల్పరాజు రమేష్ రమణ గోని రఘు కృష్ణ ఏర్పుల రాజేష్ సుర్విలింగస్వామి గౌడ్ శేఖర్ గౌడ్ యాదగిరి శంకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### మండలలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఉత్సాహంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, అనంతుల జంగారెడ్డి, ఎగ్గిడి కృష్ణ, ఎండి బురాన్, జీవలికపల్లి వెంకటేష్, బోట్ల ప్రశాంత్, బొలగాని లక్ష్మీనారాయణ, బాల్ద లింగం, సీస ఇస్తారి, భూమండ్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## ద్రవజీవామృతం ఉండగా యూరియా దండగ

**- గుండ్రాంపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ రెడ్డి**



**చిట్యాల ,జులై 24, వార్త వేదిక సూర్య :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన మరియు ఎల్ నినో ప్రభావం వలన తేలికపాటి నీటి తడుల పంటలను ఏ విధంగా సాగు చేయాలో తెలియపరుస్తూ ప్రకృతి వ్యవసాయ విధానాలలో అవగాహన కల్పిస్తూ గుండ్రాంపల్లి గ్రామంలో గోపగోని కవిత పొలంలో ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలలో ఏ విధమైన పంటలు సాగు చేయాలో సలహాలు సూచనలు తెలియజేస్తూ ప్రకృతి వ్యవసాయ అవగాహన రెండవ రోజు కార్యక్రమం లో భాగంగా రైతులకు విషరసాయనాలు వాడకుండా నేచురల్ ఫార్మింగ్ విధానం లో దేశీ ఆవు గోమూత్రం, గోపంచకాలతో తయారు చేసిన ద్రవజీవామృతం, ఘన జీవామృతం కూడా వాడుకోవాలని వీటి వలన పంటలకు కావలసిన పోష కాలు పుష్కలంగా లభిస్తాయని నేల సారవంతం అవుతుందని గుండ్రాంపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ రెడ్డి రైతులకు తెలియజేశారు. గుండ్రాంపల్లి సి ఆర్ పి కవిత ద్రజీవామృతం తయారీ విధానాన్ని చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లెవెల్ ఉద్యాన అధికారిని శ్వేత ఉద్యాన విస్తరణ అధికారి రహీం. గోపగోని కవిత, సుంకెనపల్లి సి. ఆర్. పి లగ్గని మంగమ్మ.రైతు సాధికార సంస్థ (ఆర్ వై యస్ యస్ ) సి. ఆర్. పి లు రవితేజ ,కోటేశ్వరరావు ప్రకృతి వ్యవసాయ రైతులు నాగలక్ష్మి, అనిత, లలిత, నీరజ , ధనమ్మ.ఇందిరమ్మ, మల్లేశ్.సైదులు మల్లికార్జున్. పాల్గొనడం జరిగింది.

## అధైర్య పడకండి అండగా ఉంటా..

**- రోడ్డు ప్రమాదంలో మరణించిన సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వెంకట్ రెడ్డి**



**మోత్కూరు, జూలై 24 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎలుగు పార్వతమ్మ యాదయ్య కుమారుడు సందీప్ ఇటీవల చిట్యాల మండలం వెలిమినేడు రోడ్డు ప్రమాదంలో ఆకాల మృతి చెందారు. శోక సముద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమా ట్రోఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు బీర్ల అయిలయ్యతో కలిసి పరామర్శించి, అనంతరం సందీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎలుగు పార్వతమ్మ యాదయ్య కుటుంబం తనకు దశాబ్దకాలం పైగా సన్నిహితం ఉందని, ఆ కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉండగా ఆ ఇద్దరు అకాల మృతి చెందడం తన హృదయం కలిచి వేస్తుందని, ఇంతకంటే ఘోరమైన ఘటన జీవితంలో ఎవ్వరికి కూడా రాకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాల మృతి చెందిన సందీప్ కుటుంబానికి తాను నిరంతరం అందుబాటులో ఉంటానని,అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యకులు వంగాల సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యకులు అండెం సంజీవ రెడ్డి, మాజీ ఉపాధ్యకులు పైళ్ల సోమిరెడ్డి,పి.సి.సి.రాష్ట నాయకులు పర్రెపాటి యుగంధర్, అడ్వకేట్ జనుకల. ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మెంట.నగేష్, మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, మండల గోరుపల్లి సంతోష్ రెడ్డి, నాయకులు జినుకల కనకయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.











Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**